

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం – ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి: 12 | సంచిక : 20 | పేజీలు: 12 | ఆదిలాబాద్ | వేలా: రూ.01 | శుక్రవారం 21 మార్చి 2025 | ఎడిటర్: ఫైసల్ ఖాన్





# కారుణ్యనియామకాలపై గతంలో నిర్లక్ష్యం


- ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
- జాబ్ క్యాలెండర్‌తో పాటు..కారుణ్య నియామకాలు
- నిరుద్యోగులను మోసం చేసినందుకే బిఆర్ఎస్ ఓటమి
- మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు పేరుతో పాటు బిజినెస్
- బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్



హైదరాబాద్,మార్చి20(సమయజ్యోతి):

సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు.

మిగతా 2 లో



## ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్లో 22మంది మావోల హతం

### నక్సల్స్ ముక్త భారత్‌లో పెద్ద విజయమన్న అమిత్ షా

న్యూఢిల్లీ,మార్చి20(సమయజ్యోతి):

ఛత్తీస్‌గఢ్‌లోజరిగిన కాల్పుల్లో (22 మావోయిస్టులు మృతి చెందారు. దీంతో మావోలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవలి ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో మావోలు హతమవుతున్నారు. ఈ ఘటనపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో ఇది మరో పెద్ద విజయమని అన్నారు.



## రేపు, ఎల్లుండి తెలంగాణలో వర్షాలు

- ద్రోణి కారణంగా వర్షాలు కురిసే అవకాశం
- ఉందన్న వాతావరణ శాఖ
- కొన్ని చోట్ల వడగళ్ల వానలు
- ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల వరకు తగ్గే అవకాశం

ద్రోణి కారణంగా రాగల రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో రేపు, ఎల్లుండి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వాన కూడా పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ ద్రోణి ప్రభావం వల్ల రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల వరకు తగ్గొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది.

# విషప్రచారంతోనే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది




- అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు
- అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది
- ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు
- సూర్యాపేట సభలో కెటిఆర్ ప్రసంగం

సూర్యాపేట,మార్చి20(సమయజ్యోతి):

ఓ సింగర్ చెప్పినట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీ-ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు- ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు- ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు.

మిగతా 2 లో



## ఇలా అయితే.. పదేళ్లలో ప్రపంచం అంతం

### నితీశ్ కుమార్

పాట్నా:మార్చి20(సమయజ్యోతి)

బీహార్ సీఎం నితీశ్ కుమార్ మరోసారి తన సహనాన్ని కోల్పోయారు. ఆర్జేడీ ఎమ్మెల్యే అసెంబ్లీలో మొబైల్ ఫోన్ వాడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాగే కొనసాగితే పదేళ్లలో ప్రపంచం అంతం అవుతుందని అన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. గురువారం అసెంబ్లీలో ఆర్జేడీ ఎమ్మెల్యే కుమార్ కృష్ణ మోహన్ మొబైల్ ఫోన్ వినియోగించడాన్ని సీఎం నితీశ్ కుమార్ గమనించారు. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.కాగా, అసెంబ్లీలో మొబైల్ ఫోన్లను నిషేధించిన విషయాన్ని నితీశ్ కుమార్ గుర్తు చేశారు. ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని స్పీకర్‌ను ఆయన కోరారు. 'ఇంతకుముందు మనం చాలా చూసేవాళ్ళం. ఇబ్బంది వస్తుందని తెలుసు కాబట్టి 2019లో నిషేధించాం. ఇలాగే (మొబైల్ ఫోన్ల వాడకం) కొనసాగితే వచ్చే పదేళ్లలో ప్రపంచం అంతం అవుతుంది' అని అన్నారు.మరోవైపు కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీ ఈ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో షేర్ చేశారు. నితీశ్ కుమార్ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఇప్పుడు నేను ఏమి విన్నాను? మొబైల్ ఫోన్‌ల వల్ల పదేళ్లలో ప్రపంచం అంతం అవుతుందని అసెంబ్లీలో ఒక ముఖ్య మంత్రి పేర్కొన్నారా? పిచ్చితనం. అర్థంలేని మాటలు మాట్లాడటానికి ఒక పరిమితి ఉంది!' అని విమర్శించారు.




## గత బడ్జెట్ నిధుల ఖర్చుపై శ్వేతపత్రం ఏదీ

- లెక్క తప్పిన బడ్జెట్ అంచనాలు
- నియోజకవర్గానికి 3550 ఇల్లు ఎక్కడ
- మాజీమంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ప్రశ్న

హైదరాబాద్,మార్చి20(సమయజ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉన్నదని, అది తూతూ బడ్జెట్ అని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గురువారం సికింద్రాబాద్‌లోని తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. గత సంవత్సరం బడ్జెట్‌లో ప్రకటించిన నిధులలో ఎంత మేర ఖర్చు పెట్టారో కూడా ప్రజలకు స్పష్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలనే కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో పొందుపర్చుడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు.

## కేటీఆర్‌కు రాజకీయ ఓనమాలు తెలియవు.

- రేవంత్ రెడ్డి అంచెలంచెలుగా ఎదిగారు: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- కేటీఆర్‌కు ఏ అర్హత లేదని, తండ్రి చాటు బిడ్డ అని ఎద్దేవా
- సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఎత్తే అర్హత లేదన్న మంత్రి
- అందరికీ ఫలాలు అందించేలా బడ్జెట్ ఉందన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



2లో.

మొదటి పేజీ తరువాయి

## కారుణ్యనియామకాలపై గతంలో నిర్లక్ష్యం

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ...కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం అని వివరించారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదన్నారు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదే సందర్భంలో విపక్షాల విమర్శలపై ధీటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, సీఎంపై ప్రజలు కోపంతో ఉన్నారని ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. నా మీద వ్యతిరేకత, కోపం ఉందని కొందరు అంటున్నారు.. రైతు రుణ మాఫీ చేసినందుకు నాపై కోపంగా ఉన్నారా..? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు కోపంగా ఉన్నారా..? మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రయత్నం చేస్తున్నందుకు కోపంగా ఉన్నారా..? 59 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు నాపై కోపంగా ఉన్నారా..? దేనికి ప్రజలు నాపై కోపంగా ఉంటారంటూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. అలాగే.. రేవంత్ రెడ్డికి పాలన మీద పట్టు రాలేదంటూ వస్తోన్న విమర్శలపైన ఆయన స్పందించారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. రాజయ్యను కారణం లేకుండా మంత్రి పదవి నుంచి తొలగిస్తే పట్టు వచ్చినట్టా..? సచివాలయానికి రోజు వెళ్లకపోతే పట్టు- వచ్చినట్టా అని ప్రశ్నించారు. ఏమి తెలియకుండానే ఈ స్థాయికి వచ్చానంటారా..? నల్లమల్ల నుంచి వచ్చా.. మానవ మృగాలు ఎలా ఉంటాయో నాకు తెలియదా అని హాట్ కామెంట్స్ చేశారు. కాకపోతే సీఎం అనేటోడికి విజ్ఞత ఉండాలని.. అందుకే నేను విజ్ఞతతో ప్రవర్తిస్తున్నానని అన్నారు. అందుకే ఇవాళ సామాన్యుడు కూడా సెక్రటేరియట్‌కు వస్తున్నారన్నారు. నేను ఆదేశాలు ఇస్తే కేటీఆర్ ఈపులు పగొలగొట్టరా..? కోదండరామ్ ఇంటి తలుపులు పగలగొట్టినోళ్లు కేటీఆర్ ఇంటి తలుపులు పగలకొట్టడం ఎంతసేపు.. వాళ్లలాగే మేం అణిచివేయాలనుకుంటే ఎంతసేపు అని హాట్ కామెంట్స్ చేశారు. ఇకపోతే టిటిడి వ్యవహారంపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. వారికి టిటిడి ఉంటే మనకు వైటిడి, భద్రాద్రి ఉందన్నారు. వాళ్లను బతిలాడి దర్శనం కోసం పాకులాడాలా అని అన్నారు. మకు ఇక్కడ శివాలయాలు తక్కువా అని అన్నారు. మిస్ ఇండియా పోటీలు నిర్వహిస్తే కెటిఆర్‌కు వచ్చిన నొప్పేందని అన్నారు. ఫార్ములా కేసులోకోట్లు కొల్లగొట్టిన నీకు నాపై మాట్లాడే అర్హత లేదన్నారు. మిస్ ఇండియా పోటీలతో 3వేల ఛానల్స్ వస్తున్నాయని, ఫుడ్ ఇండస్ట్రీకి పెద్ద పండగని అన్నారు. కెసిఆర్ మందు డోర్ డెలివరీ చేస్తే..నేను ఇసుక డెలివరీ చేస్తున్నా..జానారెడ్డి లాంటి వారిని అవమానించారు. సిఎం అయినంత మాత్రాన టెంపర్ మారదని రేవంత్ స్పష్టం చేశారు.

మొదటి పేజీ తరువాయి

## 22మంది మావోల హతం

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు. అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సలైట్లు- లొంగిపోవడం లేదు. అలాంటి వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబిస్తోంది. మన సైనికులు 'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకెర్‌లలో మన భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మంది నక్సలైట్లు- హతమయ్యారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుంది' అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా అమిత్ షా పేర్కొన్నారు. కాగా.. ఒకే రోజు బీజాపూర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది నక్సలైట్లు- ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను అమరుడయ్యారు. ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు. బీజాపూర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు- నిఘా సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ నేపథ్యంలోనే స్పందించిన అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

## పాదయాత్రకు సిద్ధం అవుతున్న కెటిఆర్

### వచ్చే యేడాది ప్రారంభిస్తానని వెల్లడి

**హైదరాబాద్,మార్చి20(సమయజ్యోతి):** భారాసను అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర చేయనున్నట్టు- ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాదయాత్రపై కసరత్తు జరుగుతోందని, తాను సిద్ధమవుతున్నానని తెలిపారు. అధినేత అనుమతితో వచ్చే ఏడాది నుంచి చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం జిల్లాల పర్యటనలు ప్రారంభించానన్న కేటీ-ఆర్.. డిసెంబరు వరకు పార్టీ బలోపేతం చేసే కార్యక్రమాల్లో నిమగ్నం అవుతామని చెప్పారు. భారాస రజతోత్సవాలతో పాటు- శిక్షణా తరగతులు, సభ్యత్వ నమోదు, కమిటీ-ల ఏర్పాటు- సంస్థాగత కార్యక్రమాలపై దృష్టి పెట్టినట్లు- వివరించారు. పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు అద్భుత స్పందన వస్తోందని, సూర్యాపేట కార్యక్రమానికి బహిరంగసభ తరహాలో జనం తరలివచ్చారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో భారాస అధికారంలోకి రావడం ఖాయమని కేటీఆర్ తెలిపారు.పాదయాత్ర చేస్తే ముఖ్యమంత్రి అయిపోతారన్న నమ్మకం రాజకీయ నాయకుల్లో బలపడిపోయింది. అందుకే పాదయాత్ర చేయడానికి సిద్ధంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పాదయాత్రకు సిద్ధమయ్యారు. వచ్చే ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్‌ను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పాదయాత్ర సాగుతుందని ఆయన అన్నారు. కేటీఆర్ పాదయాత్ర ప్రకటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కేటీఆర్ పాదయాత్ర చేసి పార్టీని గెలిపించి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారనే పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఉమ్మడి ఏపిలో తొలుత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2003, ఏప్రిల్ 9వ తేదీన పాదయాత్ర చేపట్టారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నుంచి ఈ పాదయాత్ర ప్రారంభం అయింది. మొత్తం 60 రోజుల పాటు- 1,500 కిలో మీటర్లు పాదయాత్ర చేశారు. రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, పశ్చిమ, తూర్పుగోదావరి, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల మీదుగా 11 జిల్లాల్లో పర్యటించారు. శ్రీకాకుళంలోని ఇచ్ఛాపురం వద్ద పాదయాత్ర ముగిసింది. మరుసటి సంవత్సరం 2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు.టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 'వస్తున్నా.. మీకోసం' పేరిట పాదయాత్ర చేశారు. 62 ఏళ్ల వయసులో 7 నెలల పాటు-కుటుంబానికి దూరంగా ఉంటూ వేల కిలోమీటర్లు నడిచారు. 2012 అక్టోబర్ 2వ తేదీన మహాత్మా గాంధీ జయంతి రోజు ప్రారంభించారు. అంతకుముందు రేవంత్ రెడ్డి కూడా పాదయాత్ర చేశారు. భట్టి విక్రమార్క కూడా చేపట్టారు.

మొదటి పేజీ తరువాయి

## కేటీఆర్‌కు రాజకీయ ఓనమాలు తెలియవు.

కేసీఆర్ కొడుకు అని తప్ప కేటీఆర్‌కు రాజకీయ ఓనమాలు కూడా తెలియవని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం అంచెలంచెలుగా ఎదిగారని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేటీఆర్‌కు ఎటువంటి అర్హతలేదని, ఆయన తండ్రి చాటు బిడ్డ అని విమర్శించారు. రేవంత్ రెడ్డి రైతుబిడ్డగా రాజకీయాల్లోకి వచ్చి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని కొనియాడారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ప్రస్తావించే అర్హత కేటీఆర్‌కు లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అందరికీ ఫలాలు అందించేలా బడ్జెట్

తెలంగాణ బడ్జెట్ అందరికీ ప్రయోజనం చేకూరే విధంగా ఉందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బడ్జెట్‌లో సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని, అందులో నల్గొండ జిల్లాకు అగ్రస్థానం ఉందని తెలిపారు. నల్గొండ జిల్లాలో ఈ రబీలో లక్ష ఎకరాల ఆయకట్టు పెరగడంతో ధాన్యం దిగుబడి పెరిగిందని ఆయన వెల్లడించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులను రెండింతలు పెంచారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యలో భాగంగా రూ. 11 వేల కోట్ల రూపాయలతో 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పిల్లలకు ఆరు నుంచి పన్నెండో తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తామని వెల్లడించారు. 12,000 కిలోమీటర్ల రోడ్లకు వచ్చే నెల 2వ తేదీన టెండర్లు పిలుస్తున్నట్లు ఆయన చెప్పారు. కొత్త హైకోర్టు భవనం, రూ. 2,700 కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం జరగనున్నాయని ఆయన పేర్కొన్నారు.

## వరుసగా నాలుగో రోజూ లాభాల బాట

### 400 పాయింట్లకు పైగా లాభాల్లో సెన్సెక్స్

**ముంబై,మార్చి 20(సమయజ్యోతి):** ఇటీవల వరుస నష్టాలతో కునారిల్లిన దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ లాభాల బాట పట్టాయి. వరుసగా నాలుగోరోజు కూడా లాభాలతోనే ముగిశాయి. ముఖ్యంగా ఆకర్షణీయంగా ఉన్న హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్లు మార్కెట్లను పరుగులు తీయించాయి. అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు ఉన్నప్పటికీ, చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో పయనించాయి. బుధవారం ముగింపుతో పోల్చుకుంటే గురువారం ఉదయం 400 పాయింట్లకు పైగా లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ముఖ్యంగా మెటల్, ఐటీ, ఫైనాన్స్ స్టాక్స్ భారీ లాభాలను ఆర్జించాయి. దీంతో సెన్సెక్స్ చాలా రోజుల తర్వాత 76 వేలను కూడా దాటింది. చివరకు సెన్సెక్స్ 899 పాయింట్ల లాభంతో 76, 348 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 283 పాయింట్ల లాభంతో 23, 190 వద్ద స్థిరపడింది. చాలా రోజుల తర్వాత 23 వేలకు పైన రోజును ముగించింది. సెన్సెక్స్‌లో భారత్ ఫోర్జ్, మ్యాక్స్ హెల్త్‌కేర్, ఫియోనిక్స్ మిల్స్, భారతీ ఎయిర్-టె-ల్ షేర్లు లాభాలను ఆర్జించాయి. కేఈఐ ఇండస్ట్రీస్, పాలీక్యాబ్, పేటీ-ఎమ్, హావెల్స్ ఇండియా షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 327 పాయింట్లు- ఎగబాకింది. బ్యాంక్ నిఫ్టీ 360 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.37 గా ఉంది.

మొదటి పేజీ తరువాయి

## విషప్రచారంతోనే బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది

మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు- తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థవంతంగా నిలబడింది.. విజయవంతంగా ఉద్యమం, సమర్థవంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ.. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి పోయింది అధికారమే.. ప్రజల అభిమానం కాదు అని కేటీ-ఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏనాటికైనా శత్రువే.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ పై ఈగ వాలకుండా కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. బండెనక బండి కట్టి.. ఏప్రిల్ 27న వరంగల్ సభకు ప్రజలు కదిలి రావాలి.. అసెంబ్లీ లో జగదీష్ రెడ్డి మంట్లడిందాంట్లో తప్పులేదు.. స్పీకర్ కు కులం ఆపాదించడం దురదృష్టకరం.. గడ్డం ప్రసాద్ స్పీకర్ కావాలని బీఆర్ఎస్ పోటీ కూడా పెట్టలేదు.. అసెంబ్లీనీ గాంధీభవన్ తో పోల్చిన ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం. ఇక్కడున్న వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు.. ఇలా రకరకాల పదవులు వచ్చాయి. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు.. ప్రజల కోసం. టీ-ఆర్ఎస్ పుట్టు-క చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. ఇవాళ కూడా బీఆర్ఎస్ అధికారం కోరుకోవడం.. తెలంగాణకు చారిత్రక అవసరం. కర్కశ కాంగ్రెస్ పాలన పీడ వదిలించుకోవాలంటే గులాబీ జెండాతోని అయితదని ప్రజలు గుర్తించారని కేటీ-ఆర్ పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క సూర్యాపేట గెలిచింది. పార్లమెంట్‌లో ఓడిపోయాం. చాలా మంది అన్నారు అయిపోయింది వీళ్ల పని అని. పార్టీ మూతపడుతది అని మాట్లాడారు. ఒక ఫినిక్స్ పక్షిలాగా ఆకాశాన్ని అందుకునే విధంగా అద్భుతంగా తన పోరాట పటిమతో ముందుకు సాగుతదో.. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు- కాంగ్రెస్‌కు, ఇటు- బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాం. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. సమావేశంలో జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## గత బడ్జెట్ నిధుల ఖర్చుపై పొంతన ఏదీ

ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు గత బడ్జెట్ లో కూడా ప్రకటించారని, ఎక్కడ ఇచ్చారో చూపిస్తారా అని ప్రశ్నించారు. అధికారం కోసం అనేక రకాల హామీలు ఇచ్చి ప్రజలకు లేనిపోని ఆశలు కల్పించారని, అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నా హామీలు అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. వరద ముంపు సమస్య పరిష్కారం కోసం నాలాలలో పూడిక తొలగింపు పనులకు తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటి వరకు పూడిక తొలగింపు పనులు ప్రారంభించలేదని, ఇంకెప్పుడు చేపడతారని ప్రశ్నించారు. హైదరాబాద్ నగరంలో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, త్రాగునీటికి కటకట ఏర్పడిందని, ట్యాంకర్ లే దిక్కు అన్నట్లు-గా పరిస్థితి మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వం ఊక దంపుడు ప్రసంగాలను మానుకోవాలని హితవు పలికారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని అన్నారు. ఇప్పటి-కై-నా ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని చెప్పారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారని, ప్రజలు ఎదురు చూస్తున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. సికింద్రాబాద్, అమీర్‌పేట తహసిల్దార్ మండలాల పరిధిలోని 69 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల క్రింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. సికింద్రాబాద్ తహసిల్దార్ పరిధిలో 37 చెక్కులలో 20 కళ్యాణలక్ష్మి, 17 షాదీముబారక్, అమీర్ పేట తహసిల్దార్ పరిధిలో 15 మందికి కళ్యాణలక్ష్మి కింద చెక్కులను పంపిణీ చేశారు. చెక్కుల కోసం వచ్చిన పలువురు లబ్దిదారులు తులం బంగారం ఎప్పుడు ఇస్తారు సారూ అని అధికారులను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు దాటినా ఇప్పటి వరకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల వెంట ఇస్తామన్న తులం బంగారం హామీ అమలుకు నోచుకోలేదని, లబ్దిదారులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని తలసాని చెప్పారు. అంతేకాకుండా మహిళలకు 2500 రూపాయల ఆర్థిక సహాయం కూడా అమలు కావడం లేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని, లేకుంటే ప్రజల నుండి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున వ్యతిరేకత ఎదురు కానున్నదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, సికింద్రాబాద్ తహసిల్దార్ పాండు నాయక్, అమీర్ పేట తహసిల్దార్ కార్యాలయ అధికారులు కిరణ్ కుమార్, కుమార స్వామి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అద్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, హన్మంతరావు, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు ప్రేమ్ కుమార్, శేఖర్, లక్ష్మీపతి, కూతురు నర్సింహ, రాజేష్ ముదిరాజ్, ఆంజనేయులు, మహేష్ యాదవ్, బలరాం, జమీర్, నోమాన్, వనం శ్రీనివాస్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @ SCRailwayindia

ద.మం. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును

**టెండర్ నెం. Y/SG/36/2024-25/20 నాటి 19.03.2025** PUB/0284

భారత అధ్యక్షుడు, ఎస్ ఆర్. డివిజన్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, హైదరాబాద్ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే తరపున, సెకిందరాబాద్ ఈ క్రింది పనుల కోసం ఓపెన్ టెండర్లను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా 11.30 గంటల వరకు 15.04.2025 వరకు ఆహ్వానిస్తుంది.

S.No. : 01 టెండర్ నం: Y/SG/36/2024-25 పని పేరు: హైదరాబాద్ విభాగం: యొక్క రచనలతో సిగ్నలింగ్ ఏర్పాట్లు అసంపూర్తిగా ఉన్నాయి (1) SC -DHNE విభాగం (UP & DN/SL) - TTR (FS +TWS +CMSC)- 47 సెట్లు, TTR (CS + CMSC) - 6 విభాగాలు, (2) SC -DHNE విభాగం - CTR (S) - 15.838 TKM & TRR (S) - 2.542 TKM, (3) MUESC section (UP & SL) - TRR (P) - 14.200Tkm (130 kmph) & (4) MUE -SC విభాగం - CTR (S) - 10.771 TKM & TRR (S) - 6.842 TKM సుమారు విలువ: 28516853. EMD : 2 92600

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, హైదరాబాద్

**టెండర్ నోటీసు నెం. NED/E-38 & E-GS-06/2024-25 తేదీ .19.03.2025** PUB/0287

కింది ఇ-టెండర్లు కోసం ఆఫర్లు ఆహ్వానించబడ్డాయి @www.ireps.gov.in

S.No. : 01 టెండర్ నెం. : NED/E-38/ 2024-25 పని పేరు: మిగిలిన వార్ఫ్, అన్ని వాతావరణ కావ్, లైటింగ్ ఏర్పాట్లు, హమాల్ షెడ్, సిసిటివి మొదలైనవాటిని వాషిమ్ (డబ్ల్యూహెచ్ఎం) వస్తువుల షెడ్ - ఎలక్ట్రికల్ ఏర్పాట్లు సుమారు ఖర్చు: 91,28, 647. బిడ్ భద్రత: 1,82,600/-. ఆఫర్ యొక్క చెల్లుబాటు: 60 రోజులు. పూర్తయిన కాలం: 12 నెలలు. ఇక్కడ లభిస్తుంది: www.ireps.gov.in, నాండెడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ కింద. ముగింపు తేదీ మరియు సమయం: 10.04.2025 యొక్క 15.00 గంటలు

S.No.: 02 టెండర్ నం.: NED/E-GS- 06/ 2024-25 పని పేరు: పునా జెఎన్ వద్ద బై పాస్ లైన్. దక్షిణ సెంట్రల్ రైల్వే-ఎలక్ట్రికల్ ఏర్పాట్ల యొక్క పూర్నా-అకోలా మరియు పూర్ణ-సికందరాబాద్ ప్రధాన పంక్తులను అనుసంధానించడానికి స్టేషన్ (3.22 కిమీ). సుమారు ఖర్చు: 95,47,490 బిడ్ భద్రత: 1,91,000/-. ఆఫర్ యొక్క ప్రామాణికత: 60 రోజులు. పూర్తి చేసిన కాలంలో: 12 నెలలు. ఇక్కడ అందుబాటులో ఉంది: www.ireps.gov.in, అండర్నేండ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్. ముగింపు సమయం: 15.00 గంటలు 10.04.2025

టెండర్ పత్రం కోసం, అర్హత ప్రమాణాలు, ప్రత్యేక షరతులు మొదలైన వివరాలు, పైన పేర్కొన్న విధంగా మా వెబ్‌సైట్‌కు వెళ్లండి. సమర్పణ ఆఫర్‌కు ముందు ఆన్‌లైన్‌లో ప్రచురించబడిన ఏదైనా కొరిగాజెండం ఉందా అని తనిఖీ చేయాలని సలహా ఇస్తారు.

A0357 డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలెక్.), నాండెడ్

మరింత టెండర్ షరతులు/వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేయడానికి, దయచేసి వెబ్‌సైట్‌ను https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద సందర్శించండి

మొదటి పేజీ తరువాయి

## ఇలా అయితే.. పదేళ్లలో ప్రపంచం అంతం

కాగా, సీఎం నితీశ్ కుమార్ వ్యాఖ్యలపై బీహార్‌లోని ప్రతిపక్ష పార్టీల నేతలు మండిపడ్డారు. 'నిరక్షరాస్యులైన సీఎం' అని అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ విమర్శించారు. 'టెక్నాలజీని వ్యతిరేకించడమే కాకుండా యువత, విద్యార్థులు, మహిళలను కూడా వ్యతిరేకించే ఇంత తిరోగమన, కాలం చెల్లిన సీఎం బీహార్‌లో ఉండటం దురదృష్టకరం. సిగ్గుచేటు' అని ఎక్స్‌లో మండిపడ్డారు.

## 2016లో బెట్టింగ్ యాప్ యాడ్ చేశా

### తరవాత వారితో ఒప్పందం రద్దు చేసుకున్నా- దానితో తనకు ఎలాంటి సంబంధం లేదు

### నటుడు ప్రకాశ్ రాజ్ వీడియో విడుదల

**హైదరాబాద్,మార్చి 20(సమయజ్యోతి):** ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్‌ల వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. వాటికి ప్రచారకర్తలుగా ఉన్న సినీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్స్‌పై పోలీసులు కేసు నమోదు చేసి, విచారణకు పిలుస్తున్నారు.

# యాసంగి సీజన్ లో ధాన్యం కొనుగోలు చేసేందుకు పకడ్బందీ చర్యలు: అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25 లో పండిన నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. గురువారం ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ తన చాంబర్ లో యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25 ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. వరి కోతల వివరాలు, గన్ని సంచుల లభ్యత , వరి సాగు విస్తీర్ణం, రైతుల సంఖ్య, పంట దిగుబడి, వాటిని ఏ రైస్ మిల్లులకు పంపుట మొదలగు వివరాలను కొనుగోలు కేంద్రాల వారిగా అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. జిల్లాలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందనే అంచనా ఉందని, వీటి కొనుగోలుకు అవసరమైన కొనుగోలు కేంద్రాల తుది జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యాసంగి ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసం ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారిగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి టోకెన్ పద్ధతి ప్రకారం క్రమ పద్ధతిలో పంట కోతలు జరిగి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత యాసంగి కొనుగోలు సీజన్ లో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల కేంద్రాలను తగ్గించి వాటి స్థానంలో ఐకేపి కేంద్రాలు ఎక్కువ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆకస్మిక వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.జిల్లాలో అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు ,ప్యాడి క్లీనర్లు , టార్పాలిన్ లు కొనుగోలు కేంద్రాలకు ఎన్ని అందిస్తున్నారు పూర్తి వివరాలు నివేదిక అందజేయాలని పౌరసరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరి శీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అంద జేయాలని తెలిపారు.ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లై అధికారి రజిత, డిసిఎస్ఓ వసంత లక్ష్మి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మూగ జీవానికి ఆరోగ్యం అందించిన టైగర్ గ్రూప్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్**

టైగర్ గ్రూప్ సభ్యులు మరోసారి తమ ఉదారతను చాటారు ,స్థానిక కే ఆర్ కే కాలనిలో నిస్సహాయ స్థితిలోఉన్న ఆవును అటుగా వెళ్తున్న టైగర్ గ్రూప్ సభ్యులు గమనించి ఆరోగ్యం కుదుట పడేందుకు సహాయం అందించారు ,వెటర్నరీ సిబ్బందింకి వివరాలు తెలపడం తో వారు వచ్చి తక్షణ చికిత్స అందించారు ,తద్వారా ఒక మూగ జీవాన్ని కాపాడారు ,ఈ కార్యక్రమములో టైగర్ గ్రూపు జిల్లా ఉపాధ్యక్షుడు లింగంపేల్లి శశికాంత్ , మహేందర్ ,దినేష్ ,అఖిల్ ,లక్షణ్ తదితరులు పాల్గొన్నారు



# నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ మార్చి 20 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండల కేంద్రములో నాడు కేసిఆర్ హయంలో మంజూరు అయినా 100 పడక గదుల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మాణాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురు వారం నాడు పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బోథ్ ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రజలకు తొరలోనే ఆసుపత్రి అందుబాటులో వస్తుంది దీని గురించి రేపు అసెంబ్లీ కూడా ప్రస్తావిస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు



# ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉంది: మహమ్మద్ అలీ షబ్బీర్

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

నిజామాబాద్ జిల్లా టీఎన్జీవో ఉద్యోగులు గురు వారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందని, ముస్లిం సోదర సోదరీమణులు ఉద్యోగుల అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తమ ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల సహకారంతో అధికారంలోకి వచ్చింది. రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్ర రాష్ట్రంగా కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సామాజిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.




# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

భీంగల్ మండలం రాహత్ నగర్ గ్రామానికి చెందిన సిరికొండ జలంధర్ అనారోగ్యంతో మృతి చెందగా, ఆ బాధిత కుటుంబానికి సహాయార్థంగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ 5000 వితరణ చేశారు. దాన్ని కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాహత్ నగర్ ఇన్చార్జ్ సేవాలాల్ చెరుకు రాజు, సిరికొండ వెంకటేష్, మూడు రాజేందర్, భూక్య రవి, రహత్నర్ గ్రామ శాఖ అధ్యక్షుడు మదన్ భూక్య రవి, నర్సింగ్ విజయేందర్, గోవర్ధన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏపీపీ సూర ప్రసాద్ కు డిసిసి అధ్యక్షుని అభినందనలు

**సమయజ్యోతి న్యూస్ కామారెడ్డి బ్యూరో**

ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ సహకారముతో కామారెడ్డి జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా భాద్యతలు చేపట్టిన దేవుని సూరప్రసాద్ కు డీసీసీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కైలాస్ శ్రీనివాస్ రావు, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు, నాయకులు మిత్రులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



# పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ

**సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి**

మహ ముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి మరియు ఉపాధ్యాయులు హాల్ టికెట్లు పంపిణీ చేశారు ఈ నెల 21వ తేదీ నుండి బోర్డు పరీక్షల సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు సమయపాలన పాటిస్తూ పరీక్షల్లో అధికమార్కులు సాధించి పాఠశాలకు పేరు తేవాలన్నారు విద్యార్థులు పరీక్షలు అంటే భయం తొలగించుకుని సక్రమంగా పరీక్షలు రాయాలని పేర్కొన్నారు ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలకు సంబంధించి తగిన జాగ్రత్తలు మెలకువలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులు అందరూ కలిసి సామూహికంగా నేల మీద కూర్చుని సహ పంక్తి భోజనాలు చేశారు ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులకు పేరుపేరునా ఆల్ ది బెస్ట్ తెలియజేస్తూ పదో తరగతిలో 10/10 జిపిఏ సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ అనిల్ నాయక్ కామిడి సతీష్ రెడ్డి పెనుకుల యాదగిరి జి సుధాకర్ రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు పి వెంకటేష్ ఆర్టు టీచర్ వెంకటేష్ పాల్గొన్నారు




# ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం : మహమ్మద్ అలీ షబ్బీర్

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

నిజామాబాద్ పట్టణ రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో గురువారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, నూడ చైర్మన్ కేశ వేణు తో కలిసి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. కళ్యాణ లక్ష్మి 146 మంది లబ్ధిదారులకు ఒక కోటి 46 లక్షల 16,936 రూ.ల విలువైన చెక్కులను, షాదీ ముబారక్ 419 మంది లబ్ధిదారులకు నాలుగు కోట్ల 19 లక్షల 48 వేల 604 రూ.ల విలువైన చెక్కులను అందిస్తున్నట్లుగా తెలిపారు. దీంతో లబ్ధిదారులకు మొత్తంగా ఐదు కోట్ల 65 లక్షల 65540 లబ్ధి జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా, ఇచ్చిన హామీ మేరకు 500 కు సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్ ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, యువతకు ఉద్యోగాలు, యువ వికాసం పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.



# పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ

**సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి**

మహ ముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి మరియు ఉపాధ్యాయులు హాల్ టికెట్లు పంపిణీ చేశారు ఈ నెల 21వ తేదీ నుండి బోర్డు పరీక్షల సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు సమయపాలన పాటిస్తూ పరీక్షల్లో అధికమార్కులు సాధించి పాఠశాలకు పేరు తేవాలన్నారు విద్యార్థులు పరీక్షలు అంటే భయం తొలగించుకుని సక్రమంగా పరీక్షలు రాయాలని పేర్కొన్నారు ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలకు సంబంధించి తగిన జాగ్రత్తలు మెలకువలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులు అందరూ కలిసి సామూహికంగా నేల మీద కూర్చుని సహ పంక్తి భోజనాలు చేశారు ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులకు పేరుపేరునా ఆల్ ది బెస్ట్ తెలియజేస్తూ పదో తరగతిలో 10/10 జిపిఏ సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ అనిల్ నాయక్ కామిడి సతీష్ రెడ్డి పెనుకుల యాదగిరి జి సుధాకర్ రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు పి వెంకటేష్ ఆర్టు టీచర్ వెంకటేష్ పాల్గొన్నారు




# ఇద్దరు మహిళల అరెస్టు

**సమయజ్యోతి న్యూస్ అచ్చంపేట**

అచ్చంపేట పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో గత నెలలో జరిగిన దొంగతనం కేసులో అశ్విని, శ్రావణి ఇద్దరు మహిళలను అరెస్టు చేశామని అచ్చంపేట పోలీసులు తెలిపారు. వారి నుంచి 12 తులాల బంగారం ఐదు తులాల వెండిని రికవరీ చేసినారు కేసును చేదించిన పోలీసులను జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథన్ అభినందించారు. మహిళా దొంగలను రిమాండకు తరలించామని చెప్పారు.

# సంపాదకీయం

## రాజకీయ సంస్కరణలు రావాలి !

రాజకీయ సంస్కరణలు లేకుండా భారత్మనుగడ సాధ్యం అయ్యేలా కనిపించడం లేదు. ఎంతసేపు సీట్లు, ఓట్లు,నాయకుల జీతాలు, భత్యాలు, పెన్షన్లు, ఉచిత పథకాలు వంటివాటి చుట్టే రాజకీయం సాగుతోంది. దీనికి ఎక్కడో ఒక చోట ముగింపు రావాల్సి ఉంది. చైనా లాంటి దేశాలు ఆర్థికంగా పురోగమిస్తుంటే భారత్ మాత్రం కేవలం రాజకీయ నాయకుల స్వార్థం కారణంగా కుంటుతోంది. ఇంకా సీట్లు పెంచుకోవాలి...తమకు అవకాశాలు పెంచుకోవాలన్న దురాలోచన తప్ప ప్రజల సమస్యలు తీర్చడం, ఆకలి బాధలు తీర్చడం, సౌకర్యాలు పెంచడం వంటివన్నీ పక్కకు పోతున్నాయి. ప్రజల ఎజెండా ముందుకు రావడం లేదు. డీలిమిటేషన్‌తో తమ సీట్లు తగ్గుతాయని గొడవ చేస్తున్న స్టాలిన్ లాంటి వారు దీనికి సమాధానం చెప్పాలి. ఆయనకు వ్తాసు పలుకుతున్న వారు కూడా సమాధానం చెప్పాలి. అలాగే పదేళ్లుగా అధికారంలో ఉన్ మోడీ ముందుగా సమాధానం చెప్పాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందా లేదా..ధరలు అదుపులోకి వచ్చాయా లేదా..నిరుద్యోగం తగ్గిందా లేదా అన్నది చట్టసభల్లో చర్చించడం లేదు. ప్రజలకు అవసరం లేని ఎజెండాలు తెరపైకి తెచ్చి, తమ పబ్బం గడుపుకునే రాజకీయాలు సాగుతున్నాయి. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. ఇంకా జనాభా పెరగాలని కొందరు ప్రాంతీయ పార్టీల నేతలు ముఖ్యంగా స్టాలిన్, చంద్రబాబు లాంటి వారు ప్రచారం చేయడం సిగ్గుచేటు. ఉన్న ప్రజలకు సరైన ప్రాథిమిక సౌకర్యాలు కలిగించకుండా తమ రక్షణ కోసం వందలకోట్లు వెచ్చిస్తున్న వీరు ప్రజలను రక్షిస్తారనుకోవడం అత్యాశే కాగలదు. మారుతున్న కాలానుగుణంగా పాలకుల్లో మార్పులు రావడం లేదు. ఇకపోతే ఒకే పార్టీలో ఉంటున్న కొందరు రాజకీయ గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారు. పాలనలో వారు, వారి కుటుంబ సభ్యులే నిరంతరంగా ఉండే విధంగా రాజకీయాలను తమకు అనుకూలంగా మార్చేసుకుంటున్నారు. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఈ క్రమంలో రాజకీయాల్లో మార్పులు రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఉండకుండా కేవలం రెండు టర్మ్‌ల కాలాన్ని మాత్రమే నియంత్రించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు తీసుకుని రావాల్సి ఉంది. ప్రజలు ఈ ఎజెండాతో ముందుకు రావాలి. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. ముువత రాజీకాయల్లోకి వస్తే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. పాలకుల నిర్లక్ష్యం,విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేయడం,ఉచిత పథకాలను ప్రవేశ పెట్టడం వంటివన్నీ తగ్గాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. మన ఓటుతో గెలిచిన నేతలు సక్రమంగా పనిచేస్తున్నారా లేదా అన్నది కూడా ప్రజలే ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. మనం ఓటుకు అమ్ముడు పోవడం వల్లనే ఇలా జరుగుతోందని గుర్తించాలి. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎల్లవేళలా ఎన్నికయ్యే పద్దతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మ్‌లకు మించి పనిచేయకుండా చట్టబద్ధ విధానం అమల్లోకి తీసుకుని రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సంస్కరణ అవసరం. అప్పుడు ప్రజల్లో ఎక్కువ మందికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వస్తుంది. కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాలు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ధ విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాల ను, పాలనను అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో అధికారం లో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. రాజకీయ నేతల అవినీతిపై తక్షణం లోక్‌పాల్ ఏర్పాటు అత్యావశ్యకం. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడింది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ధ వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. అవినీతి కేసులు ఉన్నా ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా చలామణి అవుతున్నారు. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్టామ్యానికి అర్థం ఉంటుంది.

# ఫలించిన దండోరా

# ఉద్యమ పోరాటం

## జయహెూ..మాదిగ మహాత్ముడు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా, ఎస్ సి రిజర్వేషన్లలో దళితుల మధ్య సమాన ప్రాతినిధ్యం కోరుతూ 1994 జూలై 7 మంద కృష్ణ మాదిగ సారధ్యం లో తెలుగు నేల పై ఆవిర్భవించిన ఆత్మ గౌరవ దళిత ఉద్యమం ఇది . ప్రకాశం జిల్లా ఈదు మూడి అనే చిన్న పల్లెలో 10 మంది యువకులతో ఈ ఉద్యమం పురుడు పోసుకుంది. ఎం ఆర్ పి ఎస్ లేదా మాదిగ దండోరా ఉద్యమం పేరు తెలియని వారు రెండు తెలుగు రాష్ట్రాల్లో లేరంటే అతిశయోక్తి కాదు. ఆంధ్ర ప్రదేశ్ లో పురుడు పోసుకున్న ఈ ఉద్యమం కాల క్రమేణా దినదినాభివృద్ధి చెందుతూ తన పరిధిని విస్తరించు కుంటూ దేశంలోని వివిధ రాష్ట్రాలకు పాకింది . ఎందరినో ఉద్యమం పథం లోకి దింపింది. ప్రపంచ స్థాయి ఉద్య మంగా మారింది. రిజర్వేషన్లలో సమాన వాటా కోసం సమరశంఖం పూరిం చింది ఈ ఎమ్మార్పీఎస్ ఉద్యమం. దళితుల మధ్య రిజర్వేషన్ ఫలాల సమ పంపిణీ కి సంబంధించిన ఈ అంశం అన్ని రాజకీయ పార్టీల మద్దత్తు కూడ గట్టింది కానీ, దళితుల్లో అప్పటిదాకా ఎక్కువ మొత్తం లో రిజర్వేషన్ల ఫలాలను అనుభవిస్తున్న సోదర వర్గం నుండి మాత్రం ప్రతిఘటన ఎదుర్కొంది. అనేక అధ్యయనాలు, పరిశీలన లు జరిగిన తరువాత "వర్గీకరణమే " న్యాయం అని నివేదికలు రావడం దండోరా ఉద్య మానికి నైతిక బలాన్ని పెంచింది . ఈ ఉద్యమం లక్షలాదిమంది మాది గలకు మనుష్యులుగా గుర్తింపును, గౌరవాన్ని హుందాతనాన్ని తెచ్చి పెట్టింది. లక్షలాది మంది మాదిగలను సమీక రించి మహాసభలు, నిరాహర దీక్షలు, ధర్నాలు, రాస్తా రోకోలు, ఘోరావ్ లు, బ్లాక్ డే లు జరిపి కుంభ కర్ణుడి నిద్ర నటిస్తున్న ప్రభుత్వాధి పతు లను మాదిగల డిమాండ్ ను గుర్తిం చేలా చేయగలిగింది . మాదిగల్లో ఐక్య తని, ఆత్మ విశ్వాసాన్ని, హక్కుల పట్ల గొప్ప చైతన్యాన్ని కలిగించింది. "మేకల్ని బలి ఇస్తారు.. పులుల్ని కాదు. మేకల్లా కాకుండా పులుల్లా బతకండి" అన్న అంబేద్కర్ ఉద్బోధ లోంచి, "హక్కుల కోసం బిచ్చమెత్తకండి పోరాడి సాధించు కోండి" అన్న బాబూ జగ్జీవన్ రాం పిలుపు లోంచి, " పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప" అన్న కార్ల మార్క్ మాట నుండి, "హక్కుల కోసమే తప్ప ఎవ్వరి మీదా మాకూ ద్వేషం లేదు" అన్న అబ్రహం లింకన్ మనోసరస్సు నుండి, బుద్ధుని అష్టాంగ మార్గం నుంచి, క్రీస్తు ప్రేమ సందేశం నుంచి అన్నింటికీ మించి నిజ జీవితంలో అనుభవిస్తున్న అంటరా నితనం ఆకలి మంటలలోంచి మనుష లుగా గుర్తింపుకోసం మానవ హుందాతనం కోసం కనీస హక్కుల సాధన కోసం సమాజం అట్టడుగు పొరల్లో విరిగి నలిగిన లక్షలాది మంది మాదిగల కోసం ముఖ్యంగా మాదిగ అస్తిత్వం కోసమే పుట్టింది "దండోరా" ఉద్యమం. సమాజంలో తన కులం పేరు చెప్పుకోవడానికి భయపడిన మాదిగోడు దండోరా రగిల్చిన ఉద్యమం స్ఫూర్తితో తమ పేరు చివర తన కులం పేరును గర్వంగా ఉంచగలిగాడు. జనాభా దామాషా ప్రకారం హక్కులు న్యాయం గుర్తింపు ప్రతి సాంఘిక సమూహానికి కావాలని అణగారిన కులాలు జాతులకు మేలుకొలుపు బృంద గీతిక అయ్యింది దండోరా ఉద్యమం. కేంద్ర సర్వీసుల లోను, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల లోను, నియామకాల్లో మాలలకు 80% ఉద్యోగాలిస్తూ ఉంటే మాదిగలకు 20% ఉద్యోగాలు మాత్రమే దక్కడం . రాజకీయ పార్టీలు కూడా తమ ప్రతినిధులుగా మాలలకే ఎక్కువ సీట్లు కేటాయించడం జరిగిన దరిమిలా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో %ాజ% రిజర్వ్ సీట్లు 40కు పైగా ఉంటే పది సీట్లు మాత్రమే మాదిగ %మీాూ% లు ఉండడం, ఆనాటికి ఉన్న ఆరు పార్లమెంట్ రిజర్వుడు సీట్లలో 5 మాల ప్రతినిధులు ఉండడం, కేంద్ర రాష్ట్ర మంత్రులలో కూడా అధిక భాగం మాల వారికే దక్కడం ఇలాంటి ఎన్నో ఎన్నో సంఘటనలు ఈ దండోరా ఉద్యమానికి పుట్టుకకు కారణాలుగా చెప్పుకోవచ్చు . ఉద్యోగస్థులలో ఐతే మాదిగలు చాలా వెనుకబడి ఉన్నారు. నిరుద్యోగుల సంఖ్య అయితే గణనీ యంగా పెరుగుతూ మాదిగ యువ కులను అతివాద ఉద్యమాలు తీవ్రంగా ఆకర్షించ సాగాయి. ఈ వెనుకబాటు తనమే మాదిగలను సమాజంలో తన స్థానము ఏమిటో అనేది గుర్తించడానికి కారణ భూతమైనది. కారణాలు అన్నిటి వలన మాదిగలు ఆత్మగౌరవం కొరకు పోరాటం మొదలు అయింది. మానవ హక్కుల కోసం ఆత్మగౌరవాన్ని కాపాడు కోవడం కోసం కొంచెం ఆలస్యంగా అయిన మాదిగలు నడుంబి గించారు. మానవహక్కుల పోరాట పరిరక్షణ దిశలో ఆత్మ రక్షణ నుండి, ఆత్మగౌరవం కోసం వచ్చిన చైతన్యమే దండోరా ఉద్యమం. ఈ ఉద్యమం 1994 లో అస్తిత్వ గౌరవం సమాన అభివృద్ధి, సమాన అవకాశాలు అనే బాగా వెనుకబడిన షెడ్యూల్ కులాలు నుండి వచ్చిన ఆలోచన. ఈ కారణాల వలన మాదిగ కార్యాచరణ ప్రణాళికగా దండోరా ఉద్యమం ఆవిర్భవించింది. దండోరా ఉద్యమం లేకపోతే ఈ రోజుకీ సమాజములో మాదిగల స్థాయి దిగజారి ఉండేది. దండోరా పుణ్యమా అని రాజకీయ పార్టీలలో పదవులు పొంది ఉద్యమాన్ని హేళన చేస్తున్నారు కొందరు మాదిగ నాయకులు. ప్రతి ఒక్కరు దండోరా పూర్వము మాదిగల చరిత్ర, దండోరా తరువాత మాదిగల చరిత్ర తెలుసుకుని విమర్శలు చేయాలా వద్దా అని పునః పరిశీలించు కోవడం ఆవశ్యకం. లేదంటే ఉద్యమ చరిత్రలో హీనులుగా మిగలడం తథ్యం. 2000 లో సాధించిన వర్గీకరణ ఫలితం గా ఎస్సి లలో అధిక సంఖ్యలో ఉన్న మాదిగలు వర్గీకరణ ఫలితంగా అనేక మేలులు పొందారు . 2004 నవంబర్ 5 న సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణ చట్టాన్ని కొన్ని సాంకేతిక కారణాలు చూపెడుతూ రద్దు చేసింది. వర్గీకరణ కోల్పోయాక మాదిగ ఉద్యమ ప్రయాణం పొగడ్తలూ సంపాదించింది , విమర్శలకు లోనైంది . ఆరోగ్యశ్రీ, వృద్దులు వితంతువుల వికలాంగుల పెన్షన్ వంటి పథకాల రూపకల్పనకు ఎమ్మార్పీఎస్ పోరాటమే భూమిక . 2007 లో కేంద్ర ప్రభుత్వం ఎస్సి ల రిజర్వేషన్ వర్గీకరణ అంశం పై ఉషా మెహ్రా కమిషన్ ను ఏర్పాటు చేసింది. 2008 లో ఈ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించి ఎస్ సి వర్గీకరణ ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని తన నివేదికలో వెల్లడించింది. అయిన పాలక పక్షాలు మాదిగల పై తన సవతి ప్రేమను చూపుతూ, ప్రతిపక్షాలు ఈ అంశాన్ని తమ రాజకీయాలకు వాడుకుంటూ పబ్బం గడుపుతున్నాయి. 30 సంవత్సరాలకు పైగా తమ లక్ష్యం – ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ సాధించి తీరాలని తమ ఆశయ సాధన కోసం మాదిగ మహాత్ముడు, ఉద్యమ సూర్యుడు మందా కృష్ణ మాదిగ నేతృత్వం లో ఈ ఉద్యమం నడిచింది. తమ న్యాయమైన హక్కును సాధించే క్రమంలో ఎం ఆర్ పి ఎస్ ఉద్యమం, ఉద్యమ నాయకత్వం ఎన్నో అవమానాలను ఎదుర్కొంది. 2024 లో కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం ఎస్ సి రిజర్వేషన్ వర్గీకరణ అంశం పై ఆయా రాష్ట్రాలకు అధికారం ఇచ్చేలా సుప్రీం తీర్పుకు లోబడి నేడు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ లో ఎస్ సి రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం మాదిగ జాతి చరిత్రలో సువర్ణ అధ్యాయం కానుంది. ఈ సందర్భంగా మాదిగ దండోరా ఉద్యమ కారులకు అభినందనలు, ఎం ఆర్ పి ఎస్ ఉద్యమ అమర వీరులకు నివాళులు అర్పిస్తూ, వర్గీకరణ బిల్లుకు సహకరించిన ఎన్డీయే నేతలకు ధన్యవాదాలు తెలుపుకుందాం.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్ మాదిగ

9490833108.

## ఎసిబికి చిక్కిన లంచగొండి సబ్ రిజిస్ట్రార్

**జనగామ,మార్చి20(సమయజ్యోతి):**

రూ. 20 వేలు లంచం తీసుకుంటూ స్టేషన్ ఘన్‌పూర్ సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ రెడ్‌హ్యాండెడ్‌గా ఎసిబి అధికారులకు పట్టుబడ్డాడు. ఈ ఘటన గురువారం చోటు–చేసుకుంది. చిల్పూరు మండలం వెంకటేశ్వరపల్లె గ్రామానికి చెందిన బట్టమేకల యాదగిరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. వారిద్దరికీ తమ ఆస్తిలోని ఇల్లు, ఖాళీ స్థలాన్ని సమానంగా పంచాలనే ఉద్దేశంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఇద్దరు కుమారులు బట్టమేకల శివరాజు, ధర్మరాజు వచ్చారు. 500 గజాల ఇంటి స్థలం ఉంది. దీనిని రిజిస్ట్రేషన్ చేయాలని కోరగా పార్ట్.1 పార్. 2గా చేస్తానని రూ. 22 వేలు ఇవ్వాలన్నారు. దీంతో ఇద్దరు కుమారులు డబ్బులు ఎక్కువగా అవుతున్నాయని చెప్పడంతో మధ్యవర్తి వారి వద్దకు వచ్చి ఒప్పందం కుదుర్చుకొని రూ. 20 వేలకు ఒప్పుకున్నారు.ఇబ్బందులు పడ్డ శివరాజు హన్మకొండలోని ఏసీబీ డీఎస్పీ సాంబయ్యను కలవగా పథకం ప్రకారం గురువారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో రూ. 20 వేలు రామకృష్ణ వద్ద అసిస్టెంటు–గా పనిచేస్తున్న రమేశ్‌కు అందించారు. దీంతో వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు–కొని అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం ఉదయం ఏసీబి ఆఫీసులో సరెండర్ చేస్తున్నట్లు– ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అక్రమంగా డబ్బులు అడిగినా.. ఇబ్బందులకు గురిచేసినా మాకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్. రాజు, ఎస్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హత ఉన్నవారు భరణం కోరడం తగదు

### భరణం కేసులపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,మార్చి 20(సమయజ్యోతి):**

ఇటీవల కాలంలో విడాకులు, తప్పుడు కేసులను పేర్కొంటూ భర్తల్ని హింసించే భార్యల కేసులు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో పాటు పరిస్థితులకు అనుగుణంగా లేని భరణాన్ని డిమాండ్ చేస్తున్నారు. వీటిపై ఇటీవల సుప్రీంకోర్టుతో పాటు– పలు హైకోర్టులు కీలక వ్యాఖ్యలు చేశాయి. తాజాగా, ఢిల్లీ హైకోర్టు మహిళ దాఖలు చేసిన భరణం పిటిషన్‌పై కామెంట్స్ చేసింది. సంపాదించే సామర్థం ఉన్న, అర్హత కలిగిన మహిళలు తమ భర్తల నుంచి మధ్యంతర భరణాన్ని కోరకూడదని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. గురువారం ఓ కేసులో జస్టిస్ చంద్రధారి సింగ్ మాట్లాడుతూ.. సీఆర్‌పీసీ లోని సెక్షన్ 125(భార్యలు, పిల్లలు, తల్లిదండ్రుల పోష) జీవిత భాగస్వాముల మధ్య సమానత్వాన్ని కొనసాగించడానికి, భార్యలు, పిల్లలు, తల్లిదండ్రులకు రక్షణ కల్పించడానికి ఈ సెక్షన్ ఉద్దేశమని, 'పని చేయకుండా ప్రోత్సహించేందుకు కాదు' అని అన్నారు. దీంతో విడిపోయిన భర్త నుంచి మధ్యంతర భరణాన్ని నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ని హైకోర్టు కొట్టివేసింది. ఆస్ట్రేలియా నుంచి మాస్టర్స్ డిగ్రీ, దుబాయ్‌లో పనిచేసిన అనుభవం కలిగిన మహిళ భరణాన్ని డిమాండ్ చేయడాన్ని కోర్టు తప్పుపట్టింది. పిటిషనర్‌గా ఉన్న మహిళలకు ప్రపంచ వ్యవహారాలపై విస్తృత అవగాహన ఉందని, బలమైన విద్య నేపథ్యం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. జీవనోపాధి కోసం భాగస్వాములపై ఆధారపడే మహిళల మాదిరిగా కాకుండా, ఆమె స్వయంగా సంపాదించే అవకాశం ఉందని, భరణంపై ఆధారపడకుండా ఉద్యోగం వెతుక్కోవాలని కోర్టు ఆమెకు సూచించింది.

## అభివృద్ధి పనులపై అలసత్వం వహిస్తే

# చర్యలు తప్పవు

### ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

వేసవి కాలంలో తాగునీటి కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తప్పవని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత నిజామాబాద్ పట్టణ అభివృద్ధికి 400 కోట్లు కేటాయించిందని, అభివృద్ధి పనుల్లో అలసత్వం తగదని, నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిధులు మంజూరై ఆరునెలలు గడుస్తున్నా పనులు సక్రమంగా జరగడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మంజూరైన పనులు, టెండర్ల వివరాలను ఆరా తీశారు. నిధుల వివరాలు వాటి పురోగతిని నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారుల పై తీవ్రమైన చర్యలు ఉంటాయని, గడువులోగా పనులు పూర్తిచేయాలని సూచించారు. ముఖ్యంగా త్రాగునీరు గోదావరి జలాలు అమృత్ 1, అమృత్ టు2 పారిశుధ్యం మరియు రోడ్ డ్రైనేజ్ సెంట్రల్ లైటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ, జిల్లా కలెక్టర్, నుడా చైర్మన్ కేశవ వేణు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పనిచేయాలని,రాజకీయాలు ఎన్నికల సమయంలో మాత్రమేనని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు.గురువారం ఆదిలాబాద్ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయ కేంద్రంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఎవరి సహాయం లేకుండా భవిష్యత్తులో ఆడపిల్లల పెళ్లి చేసే పరిస్థితి రావాలని ఆకాంక్షించారు.అలా రావాలంటే ప్రభుత్వాలు అనేక విధాలుగా ప్రజలకు సహకారం అందించాలన్నారు.ఇటీవల అసెంబ్లీ సమావేశాలలో ప్రజా సమస్యలపై ప్రస్తావించడం జరిగిందని పేర్కొన్నారు.కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు వెంటనే లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.లబ్ధిదారులు మధ్య దళారులను నమ్మవద్దని సూచించారు.అలాంటిది ఉంటే తనకు సమాచారం ఇవ్వాలని కోరారు.నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరుగుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.అర్బన్ 130,రూరల్ 19,మావల 19,జైనథ్ 30 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సివిఎన్ రాజు,తహసిల్దారులు శ్రీనివాస్,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక బాధ్యతను చాటుకున్న పాత్రికేయ మిత్రులు

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

పాత్రికేయ మిత్రులు గురువారం తన సామాజిక బాద్యతను చాటుకున్నారు.విధి నిర్వహణలో భాగంగా ఆదిలాబాద్ రూరల్ మండలం ఖండాలకు వెలుతున్న సమయంలో తంతోలి గ్రామ సమీపంలో ఓ యువకుడు పిట్స్ వచ్చి బైక్‌పై నుంచి కింద పడ్డాడు.ఎండలో అల్లాడుతున్న ఆ యువకుడి పరిస్థితికి చలించిన పాత్రికేయ మిత్రులు వాహనాన్ని ఆపి బాధితుడిని విలేకరులు అక్కడున్న వారి సాయంతో రోడ్డు పక్కకు తప్పించారు.నీళ్లు తాగించి ఆ యువకుడి కుటుంబీకులు వచ్చే వరకు అక్కడే ఉన్నారు.కుటుంబీకులకు అప్పజెప్పి అక్కడి నుంచి వెనుదిరిగారు.



## బడ్జెట్లో ఆదిలాబాద్ కు మొండి చేయి,ప్రశ్నించలేని స్థానిక నాయకులు.- మాజీమంత్రి జోగు రామన్న

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

బడ్జెట్లో ఆదిలాబాద్ కు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించలేని స్థానిక నాయకులు వారి వ్యవహారాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర బడ్జెట్ లో ఆదిలాబాద్ అభివృద్ధికి మొండిచేయి చూపారని,అంకెల గారడీగా బడ్జెట్ ను రూపొందిం చారని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న ఆరోపించారు .పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. జిల్లా అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న దుయ్యబట్టారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రారంభమైన చెనాక కోరట బ్యారేజ్ కు నిధులు కేటాయించలేదని,ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించక పోవడం సరికాదన్నారు. ముఖ్య మంత్రికి, ఎమ్మెల్యేకు సత్సంభంధాలు ఉన్నప్పటికీ నిధుల విషయంలో అన్యాయం జరుగుతున్నా ప్రశ్నించక పోవడం దేనికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజా సంక్షేమం




,అభివృద్ధిపై ఎమ్మెల్యేకు పట్టింపు లేదని ధ్వజమెత్తారు.అన్ని వర్గాల సంక్షేమానికి గత ప్రభుత్వం నిధులు కేటాయిస్తే ప్రస్తుత కాంగ్రెస్ హయంలో మాత్రం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.నియోజకవర్గానికి 3500 ఇండ్లు నిర్మిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విషయాన్నీ గుర్తు చేసిన ఆయన బడ్జెట్ లో వాటికి నిధులు కేటాయించలేదన్నారు. జిల్లా ప్రజల అవసరాలకు తగ్గట్లుగా నిధులు కేటాయించకపోవడం,స్థానిక ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధి లేనట్లుగా వ్యవహరించడం సరికాదని చెప్పారు.కేవలం అంకెల గారడీగా బడ్జెట్ ను రూపొందించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను జనాలు గుర్తించాలని సూచించారు. మీడియా సమావేశంలో ఇజ్జగిరి నారాయణ,పట్టణ అధ్యక్షులు అజయ్ అలాల్, గంద్రత్ రమేష్, సాజిదొద్దీన్,పవన్ నాయక్,మార్శెట్టి గోవర్ధన్,ఆప్కం గంగయ్య,అశోక్ స్వామి,దాసరి రమేష్,దమ్మ పాల్,బుట్టి శివకుమార్,దయానంద్,మౌర్య సురేందర్,మహేష్,ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## నార్నూర్,గాదిగూడ పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా,మహారాష్ట్ర సరిహద్దుతో ఉన్నందున ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. గురువారం సాయంత్రం నార్నూర్ మరియు గాదిగూడ పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు.మొదటగా పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ లు పరిశుభ్రతను కలిగి ఉండాలని తెలిపారు.నూతన పోలీసు సిబ్బంది పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకునే విధంగా విధులను నిర్వర్తించాలని తెలిపారు.రిసెప్షన్ సెంటర్లను వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదు దారు యొక్క అభ్యర్థనను స్వీకరించి సత్వర పరిష్కారం అందించే దిశగా సిబ్బందిని కేటాయించి న్యాయం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలు గంజాయి మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ




పండించడం,సేవించడం,వ్యాపారం చేయడం నేరంగా పరిగణించ బడుతుందని ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి చేకూరదనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని తెలిపారు.సైబర్ క్రైమ్ బారిన పడకుండా విద్యార్థినీ,విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఎఎస్పీ కాజల్,నార్నూర్ సీఐ రహీం పాషా,ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక శ్రేయస్సు కవిత్వానికి పరమావధి

రవి గాంచని చోట కవి గాంచును కవి ప్రకృతి వస్తువులను సన్ని వేషాన్ని చూస్తూ కవితలు రాస్తారు తమ బావాలను అంతరంగాన్ని కవితల ద్వారా వెల్లడిస్తారు కవులు సమాజ హితం గా వుంటారు దురాచారల నిర్మూలనకు సామాజిక మార్పుకు బీజాలు వేస్తారు కవులకు నిలయం మన తెలుగు రాష్ట్రాలు ప్రసిద్ధి పొందిన కవులు వున్నారు రాజుల కాలం లో కవులు తమ పాండుత్యాన్ని సభా ముఖంగా వ్యక్తం చేశారు నన్నయ్య మొల్ల తిక్కన ఎర్రన ఎర్రా ప్రెగడ కాళోజీ సి నా రే లాంటి ఎంతో మంది కవులు రాణించారు ప్రపంచ కవితా దినోత్సవం మార్చి 21 న జరుపుకుంటారు మరియు దీనిని యునెస్కో (ఐక్యరాజ్యసమితి విద్యా, శాస్త్రీయ మరియు సాంస్కృతిక సంస్థ) 1999లో ప్రకటించింది , " కవితా వ్యక్తీకరణ ద్వారా భాషా వైవిధ్యానికి మద్దతు ఇవ్వడం మరియు అంతరించిపోతున్న భాషలను వినిపించే అవకాశాన్ని పెంచడం " దీని ఉద్దేశ్యం. ప్రపంచవ్యాప్తంగా కవిత్వాన్ని చదవడం, రాయడం, ప్రచురించడం మరియు బోధించడాన్ని ప్రోత్సహించడం




మరియు అసలు యునెస్కో ప్రకటన చెప్పినట్లుగా, "జాతీయ, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ కవిత్వ ఉద్యమాలకు కొత్త గుర్తింపు మరియు ప్రేరణ ఇవ్వడం" దీని లక్షణం ప్రపంచ కవితా దినోత్సవం ఇలా కూడా పిలుస్తారు 26 సంవత్సరాల క్రితం దీనిని సాధారణంగా అక్టోబర్‌లో జరుపుకునేవారు, కానీ 20వ శతాబ్దంలో ప్రపంచ సమాజం దీనిని 15వ తేదీన జరుపుకుంది, ఇది ఆగస్టస్ కింద రోమన్ ఇతిహాస కవి మరియు కవి గ్రహీత వర్జిల్ పుట్టినరోజు . జాతీయ లేదా అంతర్జాతీయ కవిత్వ దినోత్సవ వేడుకలకు అక్టోబర్ తేదీని ఉంచే సంప్రదాయం ఇప్పటికీ అనేక దేశాలలో ఉంది. యునైటెడ్ కింగ్‌డమ్ సాధారణంగా అక్టోబర్‌లో మొదటి గురువారాన్ని ఉపయోగిస్తుంది,కానీ ఇతర చోట్ల వేరే అక్టోబర్ లేదా కొన్నిసార్లు నవంబర్ తేదీని కూడా జరుపుకుంటారు. ప్రపంచ కవితా దినోత్సవం క్యాలెండర్‌లో దీనిని ఉంచింది ఎందుకంటే ఎడిన్‌బర్గ్‌లో జరిగిన 1997 కాంగ్రెస్‌లో తారిక్ గునెర్సెల్ ప్రెజెంటేషన్‌పై పెన్ ఇంటర్నేషనల్ అధికారికంగా దీనిని ప్రతిపాదించింది టర్కీ సూచించినది మరియు మెల్‌బోర్న్ పెన్ చేత బలపరచబడింది. (1996లో తారిక్ గునెర్సెల్ మరియు గుల్సెలి ఇనాల్ మరియు ఇతరులు - పొయెటిక్ స్పేస్ ల్యాబ్ ప్రారంభించారు) పారిస్‌లోని యునెస్కో ప్రధాన కార్యాలయంలో 2021 ప్రపంచ కవితా దినోత్సవం గొప్ప మాసిడోనియన్ కవి, రచయిత, సాహిత్య అనువాదకుడు మరియు భాషా పండితుడు బ్లాజ్ కోనెస్కి 100వ జన్మదిన వేడుకలకు అంకితం చేయబడింది . అదే సమయంలో, బ్రిటిష్ కవి కరోల్ ఆన్ డఫీని 2021కి స్ట్రుగా కవితా సాయంత్రం యొక్క గోల్డెన్ రెత్ అవార్డు గ్రహీతగా ప్రకటించారు.నేడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎంతో మంది కవులు కవిత్వాలు రాసి కవితా సంకలనాలు వెలువరించారు అనేక సాహితీ సంస్థలు నిత్యం కవి సమ్మేళనాలు నిర్వహిస్తూ కవులను సముచితమూగ గౌరవిస్తూ వున్నారు కవిత గోష్టులు జరుగుతూ వున్నాయి ఉగాది సందర్భం గా అనేక ప్రాంతాలలో కవి సమ్మేళనాలు నిర్వహించి కవులను సత్కరిస్తారు సమాజ మార్పుకు కవి తన కలము ను ఎప్పటికీ ఎక్కు పెడుతూ నే ఉండాలి కవుల మధ్య స్నేహ పూర్వక వాతావరణం ఉండాలి వర్ధమన కవులకు గుర్తింపు ఇవ్వాలి కవులు తమ ఆలోచన లకు పదును పెట్టి కొత్త కవిత్వాలు రాయాలి

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్**

**భూపాల్ పల్లి జిల్లా**

**మార్చి 21 న ప్రపంచ కవిత్వ దినము సందర్భంగా 9848445134**

# మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**సమయజ్యోతి న్యూస్ ప్రతనిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.**

ఆత్మకూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు వర్గీకరణ సాధకుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ నాయకులు అజ్జపాగ లక్ష్మణ్, పిన్నంచర్ల మాసన్న, దండు శీను మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ అలుపెరుగనిపోరాటం చేశారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ఎంతోమంది మాదిగ బిడ్డలు వారి ప్రాణాలను కోల్పోయారని అన్నారు.అమరుల త్యాగాలను వారి ఆశయాలను ముందుకు తీసుకొని పోతామని అన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత చేసిందని అన్నారు. మాదిగల చిరకాల కలను మందకృష్ణ మాదిగ నాయకత్వం నెరవేరిందని అన్నారు.మాదిగలకు విద్యా, ఉద్యోగాలతో పాటు సామాజికంగా రాజకీయ రంగాలలో రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎం.రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ వర్గీకరణకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించామని అన్నారు. వర్గీకరణ న్యాయబద్ధమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవరపల్లి మాజీ సర్పంచ్ కుర్మన్న, గాలి పంపు శ్రీను, బాలమణ్యం, జానకి రాములు, శోభన్ బాబు, బుచ్చన్న కిషోర్ ఘణపురం శ్రీను, రిక్షా శీను, కృష్ణ కుమార్, అనిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ మార్చి 20 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండల కేంద్రంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేయాలి అదేవిధంగా చెనిగేల కొనుగోలులో ఎకరాకు 6.29 క్వింటలులే కాకుండా ఎకరాకు 12 క్వింటాలు కొనుగోలు చేయాలి అని అన్నారు అదేవిధంగా రైతులు కూడా దళారులకు నమ్మి మోసపోకుండా రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రలోనే అమ్మలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు డా. సంధ్యారాణి, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి,మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి,మాజీ మర్కెట్ కమిటి చైర్మన్ రుక్మాన్ సింగ్,బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, రైతు బంధు సమితి అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్,జడ్పీ కొయాప్షన్ మెంబెర్ తహేర్ బిన్ సలాం, మాజీ ఎంపీపీ రాథోడ్ సజాన్, పాక్స్ ఛైర్మెన్ మందుల రమేష్, మాజీ పాక్స్ ఛైర్మెన్ నానక్ సింగ్,వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు అభిమానులు వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ అధికారులు,బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోడ్డు గంగా రెడ్డి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విపత్తు నివారణ,ఆపదమిత్ర శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

విపత్తు సంభవించినప్పుడు స్థానికంగా ఉండే యువత,అధికారులు స్పందించి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా అందించే శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు.కలెక్టరేట్ తరపున ఆపదమిత్ర పేరుతో టీటీడీసీలో ఈనెల 17 నుంచి 29వ తేది వరకు నిర్వహిస్తున్న శిక్షణను కలెక్టర్ గురు వారం సందర్శించారు.శిక్షణకు వస్తున్న గ్రామ,మండల స్థాయి అధి, కారులతో పాటు యువకులతో మాట్లా డారు. శిక్షణ అందిస్తున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన శిక్షణను అందించాలని సూచించారు. వారం రోజుల పాటు ఆయా శాఖల అధికారులు విపత్తు సమయంలో అనుస రించే విదానాలు,ప్రాణాలు ఎలా కాపా డాలో వివరించారు.ఈ కార్యక్ర మలో డీఆర్డీఓ రాథోడ్ రవీందర్, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, వైద్యులు డాక్టర్ హరీష్, యు.స్వామి,సిబ్బంది ప్రభాకర్స్వామి, మహేందర్ తదితరులున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ విపత్తు సమయంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీఆర్ఎఫ్ రావడానికి సమయం పడుతుందన్నారు.ఆ సమయంలో ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా స్థానికంగా ఉండే వారికి ఎంపిక చేసి శిక్షణ అందిస్తున్నా మన్నారు. పంచాయతీ రాజ్, ఇరిగేషన్ ,రెవెన్యూ, సివిల్ సప్లయి, పంచాయతీ కార్యదర్శులు, యువకులు నిత్యం వంద మందికి 17 నుంచి 29వ తేది వరకు వారం రోజుల పాటు భోజన సదుపాయంతో శిక్షణ ఇస్తున్నామన్నారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో విపత్తులు సంబవించిన సమయంలో వినియోగించాలన్నారు.అదే విధంగా ఎండ కాలం ప్రారంభమైన నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ఏ విధంగా చర్యలు తీసుకోవాలో ప్రజలకు తెలియజేయాలన్నారు.అగ్ని ప్రమాదలపై ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు అవగాహన కల్పించాలన్నారు.




# ఐపిఎస్ అభిషేక్ మహంతికి ఊరట

## క్యాట్ ఆదేశాలపై 24 వరకు హైకోర్టు స్టే

**హైదరాబాద్,మార్చి20(సమయజ్యోతి):**

ఐపీఎస్ అధికారి అభిషేక్ మహంతికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఏపీలో రిపోర్టు చేయాలంటూ డీవోపీటీ జారీ చేసిన ఉత్తర్వులపై ఈనెల 24 వరకు స్టే విధించింది. తెలంగాణలో ఐపీఎస్‌గా విధులు నిర్వహిస్తోన్న అభిషేక్ మహంతిని ఏపీలో రిపోర్టు చేయాలని గత నెలలో డీవోపీటీ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ అభిషేక్ మహంతి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ క్యాట్‌ని ఆశ్రయించారు. స్టే ఇచ్చేందుకు నిరాకరించిన క్యాట్.. డీవోపీటీ-, తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేస్తూ విచారణ వాయిదా వేసింది. డీఓపీటీ- ఉత్తర్వుల మేరకు ఈనెల 20వ తేదీలోపు ఏపీలో రిపోర్టు చేయాల్సి ఉండగా.. అభిషేక్ మహంతి హైకోర్టును ఆశ్రయించారు. డీఓపీటీ ఉత్తర్వులపై క్యాట్ స్టే ఇవ్వకపోవడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేటాయించారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. తెలంగాణకు చెందిన అభిషేక్ మహంతిని నిబంధనలకు విరుద్ధంగా ఏపీకీ కేటాయించారని ఆయన వాదించారు. గతంలో ఈ కేటాయింపులపై డీఓపీటీకి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసిందని, అఖిల భారత సర్వీసు అధికారుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని మళ్లీ కేటాయింపులు చేయాలని ఆదేశించినట్లు- తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు అభిషేక్ మహంతి తన స్థానికతతో పాటు-... సర్వీసు వివరాలన్నీ డీఓపీటీ-కి సమర్పించారని, వీటిని పరిగణనలోకి తీసుకోకుండా మళ్లీ ఏపీకీ కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. పిటీ-షనర్ వాదనలు విన్న హైకోర్టు డీఓపీటీ-తో పాటు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

# నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ మార్చి 20 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండల కేంద్రములో నాడు కేసిఆర్ హయంలో మంజూరు అయినా 100 పడక గదుల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మాణాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురు వారం నాడు పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బోథ్ ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రజలకు తొరలోనే ఆసుపత్రి అందుబాటులో వస్తుంది దీని గురించి రేపు అసెంబ్లీ కూడా ప్రస్తావిస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు



# ఆదిలాబాద్-అడెల్లి రోడ్డును పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ మార్చి 20 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండల ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి ఆడేల్లి రోడ్డు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం నాడు పరిశీలించారు అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బోథ్ ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి ఆడేళ్ళి రోడ్డును త్వరలోనే ప్రజలకు అందుబాటులో వస్తుంది అని అన్నారు ఈ విషయం కూడా రేపు జరిగే జీరో ఆవర్స్ లో ప్రస్తావిస్తాను అని అన్నారు. ఈ కార్య క్రమం లో స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు



# అఖండ హరీనామ సప్త ముగింపు కార్యక్రమం పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ మార్చి 20 బజార్ హత్నూర్**

ఇచ్చోడ మండలంలోని జున్నీ గ్రామంలో గత వారంరోజుల నుండి నిర్వహిస్తున్న అఖండ హరీ నామసప్త ముగింపు కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రజలు భక్తి శ్రద్ధలతో మెలగడం వల్ల సమాజంలో ప్రశాంత వాతావరణం ఏర్పడ్తది అని అన్నారు అనంతరం గ్రామంలో మంజూరైన నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు వీరితో పాటు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# రేషన్ కార్డులు లేక నిరుద్యోగ యువతకు చిక్కులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 12సంవత్సరాలుగా ప్రజలు కొత్త రేషన్ కార్డుల కొరకు ఎదురు చూస్తున్నారని బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు పెసరి వివేక్ ఆనంద్ ( విక్కీ )ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రాజీవ్ యువవికాస్ పథకం నమోదుకు అర్హులైన నిరుద్యోగ యువతకు రేషన్ కార్డులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈవిషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.



# పక్కా ఓటర్ కార్డుకు అడుగు పడాలి

## ఆధార్ మాదిరి ప్రత్యేక ఓటర్ కార్డు రావాలి

## ఎన్నికల సంస్కరణలపై ఇసి దృష్టి పెట్టాలి

న్యూఢిల్లీ,మార్చి20(సమయజ్యోతి):

ఏటా ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నా.. ఓటు విషయంలో పక్కా ప్రణాళికలు అమలు కావడం లేదు. ఆధార్, పాన్‌కార్డు పక్కాగా ఉంటున్నా...ఓటరు కార్డును నేటికీ పక్కాగా రూపొందించుకోవడం లేదు. తాజాగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆధార్‌తో ఓటును అనుసంధానం చేస్తామని ఎన్నికల సంఘం ప్రకటించింది. నిజానికి ఈ పని ఎప్పుడో చేయాలి. ఓటు అన్నది ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎంతో విలువైనది. దీనిపై నిర్లక్ష్యం తగదు. ఓటర్ల నమోదు నుంచి దొంగ ఓట్ల వరకు ..ఎక్కడ లోపం ఉందో ఎన్నికల సంఘం ఆలోచించడం లేదు. ఎన్ని ప్రకటనలు గుప్పించినా నేటికీ పక్కాగా ఓటు నమోదు కార్యక్రమాలు జరగడం లేదు. ఓటును ఆధార్‌కు అనుసంధానం చేయాలన్న సంకల్పం నెరవేరడం లేదు. అలాగే పర్మినెంట్ ఓటర్ ఐడి కార్డు నంబర్ ఉంటే తప్ప దొంగ ఓట్లకు స్వస్తి చెప్పలేము. ఓట్లను తొలగించారన్న ఆందోళనలూ తప్పుతాయి. ఈ రెండు అంశాలను ప్రజలు, మేధావులు విస్తృతంగా చర్చించాలి. ఇకపోతే తమ ఓటు పదిలం అన్న భరోసా ప్రజల్లో రావడం లేదు. ఎన్నికల సంఘం ఈ మేరకు అనేక కార్యక్రమాలతో ప్రజల్లో ఓటు చైతన్యానికి కృషి చేయాలి. అయితే సంస్థాగతంగా ఉన్న లోటుపాట్లపై మాత్రం కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించడం లేదు. ఓటర్ల నమోదు మొదలుకుని దొంగ ఓట్ల వరకు అనేక అనర్థాలు జరుగుతున్నా పట్టించు కోవడం లేదు. ఓటు వేసేందుకు వెళ్లే వరకు ఓటు ఉంటుందో లేదో తెలియడం లేదు. ఆధార్ నమోదు చేసుకున్నట్లుగానే పర్మినెంట్ నంబర్ ఉండాలి. పాన్ కార్డు నమోదయితే పర్మినెంట్ నంబర్ ఉంటుంది. ఓటుకు పర్మినెంట్ నంబర్ రావాల్సి ఉన్నా ఎందుకనో ప్రభుత్వం లేదా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడం లేదు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేయడం ద్వారా ఓటును కూడా పర్మినెంట్ చేయాలి. ఇదే సందర్భంలో ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ కూడా కేటాయిస్తే మరీ మంచిది. అప్పుడు బోగస్ అన్నదానికి చెక్ పెట్టగలం. ఎన్నికల సంస్కరణలను ఆషామాషీగా కాకుండా పక్కాగా అమలు చేస్తేనే మంచిది. ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ ఉంటే ఇలాంటి తొలగింపు అవకాశాలు ఉండవు. ఎలాంటి లోటుపాట్లు లేని ఓటరు నమోదుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఎన్నికల సంఘం గుర్తించడం లేదు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ వ్యవస్థగా ఉన్న ఎన్నికల సంఘం ఈ మధ్య అనేక వివాదాల్లో చిక్కుకుంటోంది. విపరీతమైన అధికారాలు కలిగి ఉన్నా సమర్థత ప్రదర్శించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రాణప్రదమైనవి. ఓటర్ల జాబితాలు ఎంత స్వచ్ఛంగా, దోషరహితంగా ఉంటే ఎన్నికలు అంత సవ్యంగా జరుగుతాయి. కానీ ఇప్పుడదే వివాదంగా మారింది. ఓటర్ల నమోదు, తొలగింపు ఓ ప్రహసనంగా మారంది. పక్కా కార్యాచరణ జరగడం లేదు. శేషన్ లాగా బూజు దులిపి హంటర్ చేతబట్టిన వారు తరవాతి కాలంలొ రాలేదు. ఓటర్ల నమోదు, తొలగింపు, నిర్వహణ అంతా వివాదాల్లో నడుస్తోంది. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్ప క్షపాతంగా నిర్వ హించడం ఈ సంస్థ నైతిక బాధ్యత. ఓటర్ల జాబితాలలో అనేక అవక తవకలు బయటపడుతున్నా పట్టించు కోవడం లేదు. ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి పైనా, రాష్ట్రప్రభుత్వ సిబ్బంది పైనా ఆధారపడి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. రాష్ట్ర అధికారులు సహజంగానే అధికార పార్టీకి విధేయంగా ఉంటారు. అటు వంటప్పుడు అధికారపార్టీ బుద్ధి పూర్వకంగా రకరకాల ఎన్నికల అక్రమాలకు ఒడిగట్టితే వాటిని ఎన్నికల కమిషన్ ఏవిధంగా నివారించ గలదనే సందేహం కలుగుతోంది. ఏటా జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ ఓటర్ల సవరణపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు వచ్చిన ఆరోపణలను గమనించి సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ఓటర్ల తొలగింపు ఇప్పుడు పెద్ద సమస్యగా పరిణమించింది. దీనిని ఏ విధంగా చక్కదిద్దుతారో తెలియడం లేదు. ఓటరు ఐడి కార్డు పట్టుకుని వెళితే జాబితాలో పేర్లు ఉండడం లేదు. దీనికి పక్కా విధానం అమలు కావాల్సి ఉంది. దొంగ ఓట్ల విషయంలో కూడా ఇసి సరైన చర్యలు తీసుకోవడం లేదు. ఓట్ల నమోదులో కొన్ని రాజకీయ పక్షాలు అదే పనిమీద ఉంటాయి. అధికార పార్టీ నేతలు బోగస్ ఓట్లను చేర్పించేందుకు ప్రత్యేక కార్యక్ర మాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు అన్నచోట్లా వున్నాయి. సర్వేల పేరిట జరుగుతున్న తతంగం కూడా అధికార పార్టీ నేతల పర్యవేక్షణలోనే సాగు తోందని ప్రతిపక్షాలు అంటున్నాయి. రెవెన్యూ అధికారులు ఎటువంటి విచారణ లేకుండానే బోగస్ ఓటర్లను నమోదు చేసుకుంటు న్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. దొంగ ఓట్లు ఫలానా ప్రాంతంలో ఉన్నాయనీ, దర్యాప్తు జరిపించి నిజం నిగ్గు తేల్చాలనీ ఎన్నికల ప్రధానాధికారి జిల్లా ఎన్నికల అధికారిని ఆదేశిస్తే చక్కదిద్దు తారన్న భరోసా లేదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఇసి సక్రమంగా ముందుకు వెళ్లగలదు. అధికారుల పరిశీలనలో దొంగ ఓట్లు నమోదైనట్టు రుజువైతే తప్ప చర్యలకు ఉపక్రమించడం లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా నామినేషన్ వేయడానికి గడువు ముగిసే క్షణం వరకూ కొత్త ఓట్లను చేర్చుకునే పక్రియ కొనసాగుతోంది. ఇకపోతే రాజకీయ పార్టీల ప్రమేయంతో ఓట్ల తొలగింపు జరుగుతోందన్న వాదన ఉంది. దీనిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. దొంగ ఓట్లను తొలగించాలనే పట్టుదల కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నిజంగా ఉంటే అందుకోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. అంకిత భావంతో పనిచేసే సిబ్బందిని తగినంతగా సమకూర్చాలని రాష్ట్రపతిని అభ్యర్థించాలి. నామినేషన్ల గడువు ముగియడానికి ముందు ఉన్న ఓట్లకు పదిహేను లేదా ఇరవై శాతం కొత్త ఓట్లు నమోదు చేస్తున్నారు. నామినేషన్లు ముగిసిన తర్వాత దొంగ ఓట్లను గుర్తించి, తొలగించడానికి తగిన సమయం ఉండటం లేదు. అక్రమాలు జరిగినట్టు తెలుసుకొని ఎన్నికల పక్రియ ముగిసిన తర్వాత అధికారులపైన ఎటువంటి చర్య తీసుకున్నా లాభం ఉండదు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్లకు మంచి పేరు ఉన్నప్పటికీ ఎన్నికలలో ధన ప్రభావం విపరీతంగా పెరిగింది. అక్రమాలకు అంతులేకుండా పోతున్నది. అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం యథావిధిగా జరుగుతోంది. గతానుభవాను దృష్టిలో పెట్టుకుని పక్కాగా ఓటరు నమోదు కార్యక్రమం ఉండాలి. అవసరమైతే సాంకేతి కతను మరింతగా ఉపయోగించు కోవాలి. ఎన్నికలలో అవకతవకలకు పాల్పడిన అధికారులు ఎంతవారైనా వారిపైన చర్యలు తప్పవన్న హెచ్చరికలు కఠినంగా అమలు కావాలి. అప్పుడే భయం ఏర్పడుతుంది. అందుకు ఎన్నికల సంఘం ముందుకు వస్తుందా అన్నది చూడాలి. ఆధార్‌తో ఓటర్ ఐడీ అనుసంధానం ద్వారా దాన్ని పరిష్కరించడానికి అవకాశం ఏర్పడు తుంది. అయితే ఆధార్ కార్డు లాగానే ఓటరు ఐడికి కూడా పర్మినెంట్ నంబర్ ఉంటే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఓటును కోల్పోవడం లేదా..బోగస్‌ను నివారించవచ్చని అంటున్నారు. ఆధార కార్డు మాదరిగా ఓటర్ ఐడికి నంబర్ ఉంటే మంచిదని అంటున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా.. ఓటు పరమపవిత్రంగా ఉండేలా...ఒకరి ఓటు మరొకరు వేయకుండా..ఓటును అకారణంగా తొలగించకుండా కూడా గట్టి చర్యలు తీసుకోవాలి. ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ కఠిన సంస్కరణలతో ఎన్నికల సంఘం

## బ్యాంకులకు వరుసగా నాలుగురోజులు సెలవులు

### యధావిధిగా ఆన్‌లైన్ సేవలు

న్యూఢిల్లీ,మార్చి 20(సమయజ్యోతి):

బ్యాంకులు వరుసగా నాలుగు రోజుల పాటు మూతపడనున్నాయి. వారాంతంతో పాటు బ్యాంకుల సమ్మె ఇందుకు కారణం. వచ్చే వారం దేశవ్యాప్తంగా బ్యాంకులు సమ్మెబాట పట్టనున్నాయి. తమ డిమాండ్ల పరిష్కారం కోసం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది. మార్చి 23వ తేదీన అర్ధరాత్రి నుంచి మార్చి 25 వరకు సమ్మె కొనసాగనుంది. దీంతో ఆ రెండు రోజుల పాటు బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. డిమాండ్ల పరిష్కారం కోసం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తో జరిగిన చర్చలు విఫలమవడంతో యూఎఫ్‌బీయూ సమ్మెకు పిలుపునిచ్చింది . రెండు రోజుల పాటు బ్యాంకుల సమ్మెతో భారత ఆర్థిక రంగం స్తంభించిపోనుంది ఈ సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ బ్యాంకులతో పాటు- ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకు సిబ్బంది కూడా పాల్గొననున్నారు. అయితే వచ్చే వారంలో బ్యాంకుల సమ్మె అయినప్పటికీ ముందు నుంచే అంటే మార్చి 22 నుంచే బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. మార్చి 22న నాల్గవ శనివారం, తరువాత ఆదివారం బ్యాంకులకు సెలవులు. ఆపై మార్చి 24, 25 సోమ, మంగళవారం బ్యాంకుల సమ్మె నేపథ్యంలో దాదాపు నాలుగు రోజుల పాటు- బ్యాంకు సేవలకు అంతరాయం కలుగనుంది. బ్యాంకు సేవలు నిలిచిపోనున్నప్పటికీ ఆన్‌లైన్ సేవలు మాత్రం అందుబాటు-లో ఉండనున్నాయి. అలాగే ఏటీఎం సేవలు కూడా అందుబాటులో ఉంటాయని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. రెండు రోజుల పాటు సెలవులు, రెండు రోజుల పాటు- సమ్మె కారణంగా నగదు లావాదేవీలు, చెల్లింపులు, అడ్వాన్సులు వంటి బ్యాంకింగ్ సేవలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. తాత్కాలిక ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించడం, అన్ని బ్యాంకులకు ఐదు రోజుల పని దినాలను అమలు చేయడం, పనితీరు సమీక్షలను ఉపసంహరించుకోవడం, దాడుల నుంచి బ్యాంకు అధికారులు, సిబ్బందికి భద్రత కల్పించడం. గ్రాచ్యుటీ చట్టాన్ని సవరించడం వంటి డిమాండ్లతో బ్యాంకులు సమ్మె బాట పడుతున్నాయి.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

### త్వరలోనే తెలుగుదేశంలో చేరుతా

### వైకాపా మోసాలను తట్టుకోలేకే రాజీనామా

### ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ వెల్లడి

గుంటూరు,మార్చి 20(సమయజ్యోతి):

ఎలాంటి షరతులు లేకుండానే తెలుగుదేశం పార్టీ లో చేరతానని ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన మర్రి రాజశేఖర్ తెలిపారు. గుంటూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా అధినేత జగన్ వైఖరి, మోసం వల్లే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నా. కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేను.. 2011లో వైకాపాలో చేరా. దాదాపు 14 ఏళ్లు ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైకాపా బలోపేతానికి కృషి చేశా. 2019 ఎన్నికల్లో విజయం ఖాయం అనుకుంటున్న వేళ మరో వ్యక్తిని తీసుకొచ్చి నిలబెట్టారు. పార్టీ అధికారంలోకి వస్తే నన్ను ఎమ్మెల్సీ చేసి మంత్రి పదవి ఇస్తానని జగన్ బహిరంగంగా హామీ ఇచ్చారు. జగన్ మాట విని కార్యకర్తలు, అభిమానులు పార్టీ విజయం కోసం పనిచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ మాట తప్పి వేరే వారికి మంత్రి పదవి ఇచ్చారు. ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికల వేళ మర్రి రాజశేఖర్‌కు పదవి అంటూ మోసం చేశారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన నాకు కనీస గౌరవం ఇవ్వలేదు. చిలకలూరిపేట నుంచి గెలిచిన వ్యక్తి 2024లో గుంటూరుకు వెళ్లారు. అప్పుడు కూడా నియోజకవర్గంలో నన్ను సంప్రదించకుండా.. నన్ను కాదని వేరే వారిని నిలబెట్టారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత తిరిగి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. గుంటూరులో 53వేల ఓట్ల తేడాతో ఓడిపోయిన వారికి తిరిగి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు.

## హరీష్ రావు,మాజీ డిసిపి రాధాకిషన్ రావుల కేసు కొట్టివేత

హైదరాబాద్,మార్చి20(సమయజ్యోతి):

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ డీసీపీ రాధాకిషన్ రావులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్‌టాపింగ్ కేసులో ఎఫ్‌ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా.. ఈరోజు హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండు ఎఫ్‌ఐఆర్‌లు నమోదు అయిన విషయం తెలిసిందే. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన రెండో ఎఫ్‌ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో హరీష్ రావు, రాధాకిషన్‌రావు వేసిన పిటిషన్‌పై సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్ట పోలీసులు చేసిన ఎఫ్‌ఐఆర్‌ను క్వాష్ చేస్తూ న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎఫ్‌ఐఆర్‌లో హరీష్‌రావుతో పాటు- రాధాకిషన్‌రావును నిందితులుగా చేర్చారు. ఇప్పటికే ఇరు వాదనలు పూర్తవడంతో తీర్పును వెలువరించింది న్యాయస్థానం. ఇద్దరిపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. అధికారంలో ఉన్న సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేసి.. తనను ఇబ్బందులకు గురిచేశారని.. వారి వల్ల తనకు ప్రాణహానీ ఉందంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ కొంతకాలం క్రితం మీడియాతో మాట్లాడారు. చక్రధర్ ఇచ్చిన సమాచారం, ఆయన ఇచ్చిన ఎవిడెన్స్‌ను ఆధారంగా చేసుకుని పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. కానీ అందులో సరైన ఆధారాలు లేవని హరీష్ రావు తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. హరీష్‌రావు, రాధాకిషన్ వాదనలతో ఏకభవించిన హైకోర్టు.. పంజాగుట్టలో నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది.

## అడిషనల్ కలెక్టర్ తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

### రాజకీయాల గురించి మాట్లాడవద్దని హితవు

జగిత్యాల,మార్చి 20(సమయజ్యోతి):

పలు సందర్భాల్లో అధికారుల మధ్య వివాదాలు తలెత్తడం అరుదుగా చూస్తుంటాం. ప్రోటోకాల్‌తో పాటు- కార్యక్రమాల ఏర్పాటు సంబంధిత విషయాల్లో అధికారులు, ఎమ్మెల్యేల మధ్య చిన్నపాటి వివాదాలు చెలరేగిన సందర్భాలు ఉన్నాయి. ఎమ్మెల్యేల మాటలను లెక్క చేయకుండా తమ ఇష్టానుసారంగా ప్రవర్తించిన అధికారులపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటనలు ఉన్నాయి.తాజాగా జగిత్యాల జిల్లాలోనూ ఇలాంటి ఘటన ఒకటి చోటు చేసుకుంది. జగిత్యాల అడిషనల్ కలెక్టర్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య నెలకొన్న వివాదం పెను దుమారాన్ని రూపుతోంది.జగిత్యాల అడిషనల్ కలెక్టర్ వర్సెస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నట్లుగా పరిస్థితులు మారాయి. ఓ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీలత చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఓ అధికారిగా ఉంటూ ఇలాంటి కామెంట్స్ తగదని అన్నారు. యువతకు చెడు సంకేతాలు వెళ్తాయంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. దేశంలో పొలిటికల్ పొల్యూషన్ ఎక్కువైందని అడిషనల్ కలెక్టర్ శ్రీలత అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంశంపై మాట్లాడుతూ శ్రీలత ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే అడిషనల్ కలెక్టర్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక బాధ్యతగల అధికారి ఇలా మాట్లడకూడదని సూచించారు. సీరియస్ అంశాన్ని జనరలైజ్ చేసి మాట్లాడకూడదని అన్నారు. ఈ వ్యాఖ్యల వల్ల యువతకు చెడు సంకేతాలు వెళ్తాయని చెప్పుకొచ్చారు. బాధ్యత గల అధికారిగా ఉంటూ రాజకీయ నేతలా మాట్లాడవద్దని అడిషనల్ కలెక్టర్ శ్రీలతకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హితవుపలికారు. ప్రస్తుతం ఎమ్మెల్యే చేసిన ఈ వ్యాఖ్యలు హాట్‌టాపిక్‌గా మారాయి.

## నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

### ఉదయం 9.30 నుంచి ప్రారంభం

### 5 నిముషాల గ్రేస్ పీరియడ్ ప్రకటన

### పక్కాగా ఏర్పట్లు చేసిన విద్యాశాఖ

హైదరాబాద్,మార్చి20(సమయజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు- చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు- తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామరి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్లు లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు.సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిట్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

### జిహెచ్ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత

హైదరాబాద్,మార్చి20(సమయజ్యోతి):

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరపున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు. ఆధారాలు లేకుండా రాజకీయం చేయడానికి కేసు నమోదయ్యిందని కోర్టుకు వివరించారు. కేవలం రాజకీయ కారణాల రీత్యా ఈ కేసును పెట్టారని, న్యాయపరంగా దీని ఆధారభూతతను పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వాదనలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, బండి సంజయ్‌పై నమోదు చేసిన కేసులో తగిన ఆధారాలు లేవని తేల్చారు. ఎలాంటి నేరపూరిత ప్రకటనలు లేకుండా కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది.అన్ని వాదనలు పరిశీలించిన తర్వాత, బండి సంజయ్‌పై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. తగిన ఆధారాల్లేకుండా నేరపూరిత ఉద్దేశంతో కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పుపై బండి సంజయ్ అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపుకు నిదర్శనమని, న్యాయం గెలిచిందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

## హమాస్‌కు మద్దతుగా సోషల్ మీడియా ప్రచారం

### అమెరికాలో భారత విద్యార్థి బాదర్ ఖాన్ అరెస్ట్

వాషింగ్టన్,మార్చి20(సమయజ్యోతి):

పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ తరపున సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలతో భారతీయ విద్యార్థి బాదర్‌ఖాన్ సూరిని అమెరికా భద్రతా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బాదర్ ఖాన్ వాషింగ్టన్‌లోని జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలో రీసెర్చర్‌గా ఉన్నారు. సోమవారం అర్ధరాత్రి వర్జీనియాలోని ఆయన నివాసం వద్ద ఫెడరల్ ఏజెంట్లు- ఆయన్ని అరెస్టు చేశారు. ఆయన వీసాను కూడా రద్దు చేసినట్లు- యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ-స్ (డిహెచ్ఎస్) తెలిపింది. సోషల్ మీడియాలో హమాస్‌కు మద్దతు ప్రచారం చేయడంతో.. అతన్ని అదుపులోకి తీసుకున్నామని, ఆయన్ని భారత్‌కు పంపించే ప్రయత్నాలు చేస్తున్నట్లు- డిహెచ్ఎస్ స్పష్టంచేసింది. కాగా, తన అరెస్టు, బహిష్కరణపై బాదర్‌ఖాన్ ఇమ్మిగ్రేషన్ కోర్టులో సవాల్ చేశారు. తన భార్య పాలస్తీనా మూలాలు ఉండడంతోనే అమెరికా ప్రభుత్వం ఈ చర్యలకు దిగిందని, తనకు ఎలాంటి నేర చరిత్ర లేదని బాదర్ ఖాన్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. బాదర్‌ఖాన్ భారత్‌కు చెందిన వ్యక్తి. అయితే అతని స్వస్థలంకి సంబంధించిన వివరాలపై స్పష్టత లేదు. అయితే అతని విద్యాభ్యాసం భారత్‌లోనే గడిచినట్లు- తెలుస్తోంది. న్యూఢిల్లీలోని జామియా మిల్లియా ఇస్లామియా యూనివర్సిటీలో పీస్ అండ్ కాన్‌ఫ్లిక్ట్ స్టడీస్‌పైన పిహెచ్‌డి చేశారు. ఆ తర్వాత ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో శాంతిస్థాపనకు సంబంధించిన అంశాలపై పరిశోధనలు చేశారు. అమెరికాకు వలస వెళ్లిన బాదర్.. మఫెజ్ అహమద్ యూసఫ్ అనే పాలస్తీనా మూలాలు ఉన్న అమెరికన్ పౌరురాలిని వివాహం చేసుకున్నారు. అయితే ఆమె తండ్రి హమాస్‌లో కీలక నేత అయిన అహ్మద్ యూసెఫ్‌గా డిహెచ్ఎస్ ప్రకటించింది.

## కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన మంత్రి సీతక్క

మహబూబాబాద్,మార్చి20(సమయజ్యోతి):

కొత్తగూడ మండలంలో బాలికల గురుకుల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రభుత్వం కల్పించిన అవకాశాలను విద్యార్థులు వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సీతక్క సూచించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు- పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కొత్తగూడ మండలకేంద్రంలో చలివేంద్రం ప్రారంభించారు. కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

# నిరంతరాయంగా కొనసాగుతున్న సహాయక చర్యలు,

**నాగర్ కర్నూల్ మార్చ్ 20, సమయజ్యోతి**

నిరంతరాయంగా కొనసాగుతున్న సహాయక చర్యలు, శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలపై ఉన్నతాధికారుల సమీక్ష, ఆర్మీ జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ అజయ్ మిశ్రా, డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని, దోమలపెంట, %జూాదీజ% ఇన్లేట్ 1 ఆఫీస్ వద్ద నిర్వహించిన సమీక్షా సమావేశం లో ఆర్మీ జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ అజయ్ మిశ్రా, డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ ఉన్నతాధికారులు, సహాయక బృందాల ఉన్నతాధికారులతో, టన్నెల్ లోపల ప్రమాద ప్రదేశంలో జరుగుతున్న సహాయక చర్యలపై, తిసుకోవాల్సిన భద్రత ప్రమాణాలను విశ్లేషించారు.

ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. టన్నెల్ లోపల పరిస్థితులను అనుసరించి భద్రతా ప్రమాణాలను పాటిస్తూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు వివరించారు. టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక

> శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలపై ఉన్నతాధికారుల సమీక్ష, ఆర్మీ జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ అజయ్ మిశ్రా

పనులకు ఆటంకంగా ఉన్న ఊట నీటిని అధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటకు తరలిస్తున్నట్లు తెలిపారు.

జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారుల సూచనలను పాటిస్తూ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు చేపడుతున్న బృందాలను నిరంతరం అప్రమత్తంగా ఉంచుతున్నట్లు, ప్రమాదంలో చిక్కుకున్న వారు ఉంటున్నట్లు గుర్తించిన ప్రదేశంలో స్టీలును, మట్టిని, సహాయక బృందాలు పూర్తిస్థాయిలో తొలగించేందుకు చర్యలు చేపడుతున్నట్లు, పెద్ద పెద్ద బండ రాళ్లను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు తెలియజేశారు. మట్టిని, కన్వేయర్ బెల్ట్, ద్వారా బయటకు పంపే ప్రక్రియ నిరంతరం కొనసాగిస్తున్నట్లు వివరించారు. నీటి ఊటలు, మట్టి ఎక్కువగా ఉండటం వంటి సవాళ్లను అధిగమించేందుకు యంత్రాలు, ప్రత్యేక నిపుణులను రంగంలోకి దించినట్లు తెలిపారు. సహాయక చర్యలు ప్రతి రోజు 5 షిఫ్టులుగా కొనసాగుతున్నాయని, ఉదయం 7 గంటలకు, 11 గంటలకు,





మధ్యాహ్నం 3 గంటలకు, రాత్రి 7 గంటలకు, 11 గంటల షిఫ్టుల్లో, ప్రత్యేక సహాయక బృందాలు నిరంతరాయంగా పనిచేయిస్తున్నారని వివరించారు. టన్నెల్ లోపల జరిగే సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వివరించారు. 26 రోజులుగా ఎస్-ఎల్బీసీ టన్నెల్‌లో రాత్రి పగలు తేడా లేకుండా 5 షిఫ్టులుగా పనిచేస్తూ, ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని, స్టీల్, బండరాళ్లను తొలగిస్తూ సహాయక చర్యల లో పాల్గొంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల సహాయక బృందాలను తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ అజయ్ మిశ్రా, అధికారు లను అభినందించారు. సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారులు, కల్నల్ సురేష్, కల్నల్ పరీక్షిత్ మెహర, వికాస్ సింగ్ ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులు డాక్టర్ హరీష్, జిఎస్ఐ అధికారులు తప్లీ యాల్, భట్టాచార్య, శైలేంద్ర, లక్ష్మణ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, ర్యాట్ హోల్ మైనర్స్, అన్వి రోబోటిక్స్ , కడావర్ డాగ్ స్క్వాడ్, జే పి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

### లింగాల మండల ఏ పి ఎం శ్రీహరి

**నాగర్ కర్నూల్ మార్చ్ 20, సమయజ్యోతి**

మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.మండల ఏ పి ఎం శ్రీహరి అన్నారు.గురువారం లింగాల మండల కేంద్రంలోనీ మహిళా సమాఖ్య భవనం లో సమాఖ్య అధ్యక్షురాలు అతినారపు సరసుపతి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ సి సమావేశం లో ఐకేపీ మండల ఏ పి ఎం శ్రీహరీ మాట్లాడుతూ .ఒక వ్యక్తిని నియామకాల ద్వారా.బలవంతంగా .బలప్రయోగం ద్వారా. ఒక ప్రాంతం నుంచి మరొక చోటికి తరలించి ఆశ్రమం కల్పించడం.అవయవాల దోపిడీ. ఉద్యోగాల పేరుతో. ఇతర ప్రదేశాలకు తిష్కా పోవడం. ఒక వ్యక్తిని మోసం చేయాలనీ తీపిగా మాట్లాడి ప్రేమతొని పిలిచి.గుడ్ టచ్. బాడ్ టచ్. అనే విషయాల పట్ల ఏంతో మంది పిల్లల కు మోసం చేసి అట్టి పిల్లలా దగర తిసి లైంగిక వేదింపులకు పాల్పడడం జరుగుతుంది. అలాంటి వారిపై చర్యలు తీసుకోవడానికి మనం అందరం కలిసి పని చేసి నప్పుడే అక్రమ రవాణా ను అరికట్టావచ్చు అని అన్నారు. సి సి రామకృష్ణ మట్లాడుతూ ఇక్కడి నుండి ఇతర ప్రాంతాలకు పిల్లల మహిళాల తరలించి వ్యభిచార గృహం లో కి పెట్టీ డబ్బులూ దండుకుంటున్నారు ఆదే విధంగా డ్రాంక్స్ కు బానిస చేసి వారి వైపు మలుచుకొని లైంగిక వేధింపులు చెయడం జరుగుతది. ఆదే విధంగా లైంగిక వ్యాపారం బాధితురాలు పై ప్రభావం చేయడం. సైబర్ ఆధారిత మానవ చట్టాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. మహిళలపై అఘాయిత్యాలు జరిగినచో 181 కి సమాచారమ్ అందజేయాలని సూచించారు. పిల్లలపై లైంగిక వేదింపులకు గురి అయిన చొ 1098 కి సమాచారం ఇవ్వాలని కోరారు. మండలము లోని ప్రతి గ్రామం లో మహిళా సంఘాల ప్రతినిధులు బలోపేతం కావాలని సూచించారు. మండలము లో 42 గ్రామ సంఘ లు ఉనాయని వాటిలో 39 మంది వి ఓ ఏ లు ఉన్నారని. అందులో రెగ్యులర్ గా ఆన్లైన్ లో సంఘాల సమాచారం నమోదు చేయాలని కోరారు. ప్రతి గ్రామ సంఘం రెగ్యులర్ గా నిర్వహించి సంఘాల బలోపేతం కూ కృషి చేయాలని కోరారు. ప్రతి నేల గ్రామం సంఘం తో పాటు చిన్న సంఘలు మీటింగ్ లు ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమం లో మండల మహిళ అధ్యక్షురాలు అధినారపు సరస్వతి . కోశాధికారి . కోశాధికారి వెలుగు ఐకెపి సి సి లు రామకృష్ణ. చందు. యాదగిరి. శంకర్ లాల్. కోనేరు సంస్థ ఏరియా కోఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్. వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ఒకే దేశం ఒకే ఎన్నిక పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**సమయజ్యోతి ఆలేరు మార్చి 20**



భారతదేశంలో ఒకేసారి ఎన్నికలు కాకుండా రాష్ట్రాలలో తరచూ జరిగే ఎన్నికలతో ప్రజాధనం దుర్వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యపరచాలని బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చాడు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో ఒకే దేశం ఒకే ఎన్నిక పై మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యాశాల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొనీ మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడని అన్నారు. దేశం ఆర్థిక పురోగతి సాధించాలంటే దేశవ్యాప్తంగా ఒకటేసారి ఎన్నికలు జరగాలని తెలిపారు. పలుసార్లు ఎన్నికలు జరగడం వల్ల ప్రజాధనం దుర్వినియోగంతో పాటు సామాన్యులు ఆర్థిక భారంతో ఎన్నికల్లో పోటీ చేయలేకపోతున్నారు. 1967 వరకు జమిలి ఎన్నికలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటును రద్దు చేయడంతో ప్రస్తుతం దేశంలో దేశంలో, రాష్ట్రాలలో వేరువేరుగాఎన్నికల జరగడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందడంలో జాప్యం జరుగుతుంది దీంతో ప్రజలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అనంతరం మండల శాఖ ఆధ్వర్యంలో ఆయనను పూల దండలు చాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ బోగ శ్రీనివాస్,ఒకే దేశం ఒకే ఎన్నిక మండల కన్వీనర్ బైరి మహేందర్ గౌడ్,శేషత్వ అమరేందర్,జిల్లా యువ మోర్చా అధికార ప్రతినిధి తెరల శంకర్,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి తండా ప్రశాంత్,ఉపాధ్యక్షులు సుదగాని సురేష్,కంతి రవి, మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు అర్చన,సీనియర్ నాయకులు ములుగు రాజు, కటికే వెంకటేష్, బూత్ అధ్యక్షులు కాంద్రాజు శ్రీను, వడ్డేపల్లి కిషన్,గడ్డం సందీప్, వాసు, శ్యామల,శ్రీకాంత్, గాజరాజుల శంకర్,గాజుల సారయ్య, గంధం కృష్ణమూర్తి, శ్రీకాంత్ ,కిషోర్,నగేష్భాను,శివ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### - ఆర్థిక సహాయాన్ని అందించిన ఎక్స బండలేమూర్ గ్రామ సర్పంచ్ మంగా శ్రీనివాస్

**ఇబ్రహీంపట్నం, 20 మర్చి సమయజ్యోతి**

రంగారెడ్డి జిల్లా, బుధవారం మంచాల్ మండల్ బండలేమూర్ గ్రామానికి చెందిన లొంగారి రాజు అనారోగ్యంతో మరణించడం జరిగింది.

విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. యొక్క అంత్యక్రియల కోసం ఎక్స గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మంగ శ్రీనివాస్ మాట్లాడుతూ. చిన్న వయసులోనే చనిపోవడం అనేది చాలా బాధాకరమని కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల ఐలయ్య, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎల్ మల్లేష్, సొసైటీ మాజీ డైరెక్టర్ నాతి చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు వట్టి పెద్దులు, గిరి, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు బోర్డుల వితరణ

**సమయజ్యోతి రాయికల్**

రాయికల్ మండలం వీరాపూర్ ప్రాథమిక పాఠశాలకు వెలమల గంగాధర్, చుక్క పెద్దులుల జ్ఞాపకార్థం రెండు గ్రీన్ బోర్డులను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు రామ్, లక్ష్మణ్, రజిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్, ఉమ, లు పాల్గొన్నారు.



## పరీక్షల వేల భయాందోళన వద్దు

### - మాజీ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శంభుని రాజ్ కుమార్ గౌడ్

**సమయజ్యోతి /చిన్న శంకరం పేట మార్చి 20**



చిన్న శంకరపేట మండల కేంద్రంలో సూరారం గ్రామం పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు భయాందోళనకు గురి కావద్దని మాజీ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శంభుని రాజ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని గురువారం రోజున ఆయన మాట్లాడారు. ఈనెల 21నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు. పదవ తరగతి బోర్డు నియమాలిని తూచా తప్పకుండా పాటించాలన్నారు. సమయాన్ని పాటిస్తూ విద్యార్థులు 30 నిమిషాల ముందే పరీక్షల కేంద్రానికి వెళ్లాలని సూచించారు. అదేవిధంగా ఎగ్జామ్ రాస్తున్న విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతూ గ్రామానికి మరియు మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

## టెంటు బహూకరణ

**సమయజ్యోతి ఆలేరు మార్చి 20**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు డిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగా ఉపేందర్ రెడ్డి 15వేల రూపాయలు విలువచేసే టెంటును బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎర్ర లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎండిపోతున్న వరి పంటలు

**సమయజ్యోతి మార్చి 20 ఇల్లంతకుంట**



చివరి దశలో ఉన్న వరి పంట పొలాలను ఎండిపోకముందే రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను వంతడుపుల గ్రామ రైతులు గురువారం ఒక ప్రకటనలో ప్రాధేయపడ్డారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ అన్నపూర్ణ రిజర్వాయర్ నుండి ఇల్లంతకుంట బిక్క వాగులోకి నీటిని విడుదల చేయాలని. తద్వారా భూగర్భజలాలు పెరిగి బోర్ల బావులకు నీటి శాతం పెరుగుతుందని.కావున పంట పొలాలు ఎండిపోకముందే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొండికొప్పుల విజయ్, కొండి కొప్పుల జనార్ధన్ నల్లగొండ స్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జైలు పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ శ్రీమతి జి సబిత

**నాగర్ కర్నూల్ మార్చ్ 20, సమయజ్యోతి**

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ శ్రీమతి జి సబిత నాగర్ కర్నూల్ పట్టణంలోని సబ్ జైల్ ను తేదీ 20-03-2025 నాడు సందర్శించి జైలులో ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు జైలు పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ఖైదీలకు వొండే ఆహార పదార్థాలను వంటగదిని పరిశీలించారు తదనంతరం ఖైదీలతో మాట్లాడుతూ అడ్వకేట్ ని పెట్టుకోలేని పరిస్థితిలో ఉన్నవారికి ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామన్నారు పిల్లలకు మహిళలకు ఎస్సీ ఎస్టీలకు సంవత్సర ఆదాయం మూడు లక్షల లోపు ఉన్నవారికి ఉచితంగా న్యాయవాదిని నియమిస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో జైల్ సూపర్ఇండెంట్ నాగరాజు పాల్గొన్నారు



# ఎస్సీవర్గీకరణ హీరోలు మందకృష్ణ, చంద్రబాబు

## వారిద్దరి వల్లనే వర్గీకరణకు న్యాయం దక్కింది

## మందకృష్ణ గుండె ధర్యంతో మాదిగలకు బలం

## ఎస్సీవర్గీకరణ చర్చలో పవన్ కళ్యాణ్

**అమరావతి,మార్చి 20(సమయజ్యోతి):**

ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే మందకృష్ణ మాదిగ, ఏపీ సీఎం చంద్రబాబు కారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాదిగ అని చెప్పగలిగే గుండె ధైర్యం కలిగిన వ్యక్తి మందకృష్ణ. ఆ కులానికి వన్నె తెచ్చిన ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయి. గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయి. సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదిక చాలా అద్భుతంగా ఉంది. ఇది అందరికీ మేలు చేస్తుందని ఆశిస్తున్నట్లు పవన్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో అందరికీ మేలు జరుగుతుందని ఆశిస్తున్నట్లు- ఆయన తెలిపారు. మాదగ కులానికి వన్నె తెచ్చిన మందకృష్ణకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. అసమానతలపై ఇంకా పోరాటం చేయాల్సి ఉందన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. వర్గీకరణపై ఇచ్చిన మాట సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారని అన్నారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. కమిషన్ నివేదిక ప్రకారం జిల్లాల వారీగా దామాషా ప్రకారం రిజర్వేషన్ విధానం అమలు చేయాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో దళితులు అగ్రపథాన నిలిచారని గుర్తు చేశారు. దళిత వాడల్లో సంపద సృష్టి జరిగిందని వివరించారు. 800 ఎకరాలు దళితుల భూములు ఇడుపులపాయ ఎస్టేట్‌లో జగన్‌రెడ్డి కుటుంబం ఆక్రమించుకుందని ఆయన ఆరోపించారు. టీడీపీ మరో ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎస్సీలకు సంబంధించిన అనేక పథకాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కోసం టీడీపీ మొదటి నుంచీ కట్టు-బడి ఉందని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు ఎస్సీ వర్గికరణపై ఏక సభ్య కమిషన్ నివేదికను మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఉభయ సభల ముందు ప్రవేశపెట్టారు. దీనిపై స్వల్పకాలిక చర్చ జరిగింది. అందులోభాగంగా ఈ అంశంపై సీఎం చంద్రబాబు నాయుడితోపాటు- డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ తదితరులు సభలో మాట్లాడారు.

# వరుషికొండ భవనాలపై

# ఆలోచన చేస్తున్నాం

## ఎపి సద్దాంగా ఊహించుకున్న జగన్

## అందుకే 700 కోట్లతో భవనాల నిర్మాణం

## జగన్‌పై మంత్రి లోకేశ్ విమర్శలు

**విజయవాడ,మార్చి20(సమయజ్యోతి):**

వైసీసీ నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా ఊహించుకున్నారని మంత్రి లోకేశ్ మండిపడ్డారు.. 30 ఏళ్ల పాటు- పదవిలో కొనసాగుతానని కలలు కన్నారంటూ లోకేష్ ఎద్దేవా చేశారు. రుషికొండలో నిర్మించిన విలాసవంతమైన ప్యాలెస్ పై స్పందిస్తూ.. పైవిధంగా వ్యాఖ్యానించారు. రుషికొండ ప్యాలస్ గురించి నారా లోకేష్ మాట్లాడుతూ.. 'తొలుత ఇది ఏపీ ప్రభుత్వ పర్యాటక శాఖ ప్రాజెక్ట్.. తర్వాత అది శిశ్ మహల్ గా మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా భావించారు. అందుకే మరో 30 ఏళ్ల పాటు తానే పదవిలో ఉంటానని నమ్మి.. అంత విలాసవంతమై భవనాన్ని నిర్మించారని చెప్పుకొచ్చారు. లోకేష్ మాట్లాడుతూ.. 'మా తాత, నాన్న ఇద్దరు ముఖ్యమంత్రులుగా పని చేశారు. కానీ వారి హయాంలో నేను ఇంత విలాసవంతమైన భవనాన్ని, ఇంత పెద్ద గదులను చూడలేదు. శిశ్ మహల్ నిర్మాణం కారణంగా పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ రాష్ట్ర ప్రభుత్వం మీద 200 కోట్ల రూపాయల జరిమానా విధించింది' అని తెలిపారు. 'వైసీపీ అధ్యక్షుడిది చాలా చిన్న కుటుంబం. ఆయన తల్లి, సోదరిలను కుటుంబం నుంచి పంపించి వేశారు. ప్రస్తుతం ఆయన, భార్య, పిల్లలు మాత్రమే ఉన్నారు. కేవలం నలుగురు కుటుంబ సభ్యుల కోసం 700 కోట్ల రూపాయల ఖర్చు చేశారు. ఆఖరికి ప్రధాన మంత్రి కూడా ఇంత పెద్ద ఇంట్లో నివాసం ఉండరని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం ఆ భవనాన్ని ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై ఆలోచనలు చేస్తుంది అని తెలిపారు.

# ఎస్సీల్లో బుడగజంగం కులం చేరిక

## ఎపి అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం...కేంద్రానికి నివేదిక

## దళితులకు పెద్దపీట వేసిన ఘనత టిడిపిదన్న బాబు



**అమరావతి,మార్చి 20(సమయజ్యోతి):**

బుడగజంగం కులాన్ని ఎస్సీలో చేర్చాలంటూ చేసిన తీర్మానాన్ని ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. శాసనసభ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని గతంలోనే చెప్పాం.. ఆ మాట నిలబెట్టుకుంటున్నామని చంద్రబాబు అన్నారు. దళితులకు పెద్దపీట గతంలో వేశామని, ఇప్పుడూ అందుకు కట్టబుడి పనిచేస్తున్నా మని వెల్లడించారు. లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగిని, అసెంబ్లీ స్పీకర్‌గా ప్రతిభా భారతిని చేశామని, ఆ ఘనత తెలుగుదేశం పార్టీదని అన్నారు. అసెంబ్లీలో ఆయన ఎస్సీ వర్గీకరణపై మాట్లాడారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే సమస్య పరిష్కారం అవుతుందని గతంలోనే చెప్పాను. జిల్లాల వారీగా కేటగిరి విభజన చేయాల్సి ఉంటుంది. జనగణన తర్వాత మరోసారి జిల్లాల వారీగా కేటగిరిల విభజన చేసేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు. ఏబీసీడీ కేటగిరి విభజన కోసం 1996లో కమిటీ- వేశాం. ఉమ్మడి ఏపీలో రేషనలైజేషన్, కేటగిరిలపై 2000 సంవత్సరంలో చట్టం చేశాం. ఆ చట్టాన్ని కోర్టు కొట్టివేసింది. ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందే నని ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఇచ్చింది. స్థానిక సంస్థల్లో కల్పించాల్సిన రిజర్వేషన్లపై కూడా కమిటీ- అధ్యయనం చేసింది. ఎస్సీ వర్గీకరణ సాకారం కావడంలో నా ప్రయాణం కూడా సుదీర్ఘంగా సాగింది. మొదట కమిటీ- వేసినప్పటి నుంచి సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ఉండటం నా అదృష్టం. సామాజిక న్యాయం కోసం పరితపించిన మహనీయుడు ఎన్టీఆర్. పేదల కోసం శాశ్వత గృహనివాస పథకం తీసుకొచ్చిన మొదటి వ్యక్తి ఆయన. ఎస్సీల పట్ల వివక్ష ఇంకా కొనసాగుతుండటం బాధాకరం. అంటరానితనం నిషేధానికి జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను నేనే వేశా. అంటరానితనం రూపుమాపడానికి ఎన్నో జీవోలు జారీ చేశాం. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ సెల్ ఏర్పాటు చేశాం. హోటళ్లు, మంచినీటి బావుల వద్ద వివక్ష పాటించకుండా చట్టపరంగా చర్యలు తీసుకున్నాం. సాంఘిక సమానత్వంపై ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహించాం అని వివరించారు. లోక్‌సభ స్పీకర్‌గా ఒక దళితుడిని చేసిన పార్టీ తెలుగుదేశం అంటూ.. స్పీకర్‌గా బాలయోగి ఎంతో బాగా రాణించారు. దళిత మహిళ ప్రతిభాభారతిని స్పీకర్ చేసిన ఘనత కూడా తెలుగుదేశానిదేనన్నారు. ఎస్సీ అయిన కాకి మాధవరావును రాష్ట్ర సీఎస్‌గా చేసింది తెదేపానే. నేను యునైటె-డ్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఎస్సీ అయిన కేఆర్ నారాయణన్‌ను రాష్ట్రపతిని చేశాం. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీలకు కీలక పదవులు ఇచ్చింది. గతంలో ఎస్సీ అయిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశారు. ఇప్పుడు ఎస్టీ అయిన ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిగా చేసిందని అన్నారు. ఎస్సీ కోసం రూ.8,400 కోట్లతో ఆర్థిక చేయూత పథకాలు తీసుకువచ్చాం. గతంలోనూ మాల, మాదిగ సామాజిక వర్గాలకు దామాషా ప్రకారం నిధులు కేటాయించాం. ఎస్సీ వర్గీకరణకు కట్టు-బడి ఉన్నా. నా రాజకీయ జీవితమంతా పేదలకు న్యాయం చేసేందుకే కృషి చేశాను. ఎస్సీ వర్గీకరణ అంశంలో మాకు సహకరించిన పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నా. రాష్ట్రంలో మౌలిక వసతులు పెంచేందుకు గతంలో పీపీపీ విధానం తీసుకువచ్చాను. కొత్తగా ఈ నెలలో పీ4 విధానం తీసుకురానున్నాం. ఆర్థికంగా బాగున్న వారు సమాజానికి ఎంతోకొంత తోడ్పాటు నందించాలి. పేదరికంలో ఉన్న 30లక్షల కుటు-ంబాలను దత్తత తీసుకునే ఏర్పాట్లు- చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

# ప్రజాప్రతినిధుల సాంస్కృతిక ప్రదర్శన

## ఆకట్టుకున్న రఘురామ దుర్యోధన పాత్ర

## బాలచంద్రుఇ వేషధారణలో మంత్రి కందుల దుర్గేశ్

## చప్పట్లతో అభినందించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్

**విజయవాడ,మార్చి20(సమయజ్యోతి):**

విజయవాడఏ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు గురువారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలను స్వయంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, తదితరులు హాజరయ్యారు. క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు బహుమతులను అందజేసారు. దుర్యోధనుడు వేషధారణలో ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు ఆకట్టుకున్నారు. ఏమంటివి ఏమంటివి అంటూ ఎన్టీఆర్ డైలాగ్స్‌తో రఘురామకృష్ణంరాజు ఏకాపాత్రాభినయం చేశారు. రఘురామకృష్ణంరాజు డైలాగ్స్‌కు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి సహా సభ్యులంతా చప్పట్లు కొట్టారు. కేరింతలతో ప్రాంగణం మార్మోగింది. తమ తమ స్థానాల్లో నిలబడి రఘురామను మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అభినందించారు. దానవీరశూర కర్ణ సినిమాలోని ఎన్టీఆర్ డైలాగ్స్‌తో రఘురామ ఏకపాత్రాభినయం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరావులు హాస్య నటనతో ఆకట్టుకున్నారు. ఇరువురు ఎమ్మెల్యేలు పాటలతో హాస్యం పండించారు. ఎమ్మెల్యేల నటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తదితరులు కడుపుబ్బా నవ్వుకున్నారు. పల్నాటి బాలచంద్రుడి వేష ధారణలో మంత్రి కందుల దుర్గేష్ అదరగొట్టారు. వేషధారణ, అద్భుతమైన డైలాగ్‌లతో అందరినీ ఆకర్షించారు. దుర్గేష్ ప్రదర్శనకు సభ్యుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి.ద
ఏప్రిల్ 4 నుంచి అమరావతి చిత్ర కళా వీధి'

# పోస్టర్ ఆవిష్కరించిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**అమరావతి,మార్చి20(సమయజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్‌లో నిర్వహించనున్న 'అమరావతి చిత్ర కళా వీధి' కార్యక్రమం పోస్టర్‌ను డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వితో కలిసి ఆవిష్కరించారు. ఏప్రిల్ 4 నుంచి తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో జరగనున్న 'అమరావతి చిత్ర కళా వీధి' కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న కళాకారులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి, వారి కళా ఖండాలను ప్రదర్శించి విక్రయించడానికి, కళాభిమానులతో ప్రత్యక్ష సంభాషణకు అవకాశం కల్పిస్తుందని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ ప్రత్యేకమైన కళా ఉత్సవం ఆంధ్రప్రదేశ్‌లోని కళాకారులందరికీ ఒక ఆశాకిరణంలా నిలుస్తుందని చెప్పారు. ప్రతిభావంతులైన కళాకారులు వారి కళను ప్రదర్శించడానికి, గుర్తింపు పొందడానికి ఒక వేదికను అందించడంలో తన పూర్తి మద్దతు ఉంటు-ందని హామీ ఇచ్చారు. సంవత్సరాలుగా విస్మరించబడిన కళాకారులను ప్రోత్సహించడానికి మంత్రి కందుల దుర్గేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక కమిషన్ కట్టు-బడి ఉందని తేజస్వి తెలిపారు.

# వైభవంగా ఖాద్రి నారసింహుడి బ్రహ్మోత్సవాలు

**కదిరి,మార్చి20(సమయజ్యోతి):**

శ్రీ సత్యసాయి జిల్లా ఖాద్రీ లక్ష్మీనర సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లోభాగంగా గురువారం కదిరిలో ఖాద్రీ లక్ష్మీనారసింహుడి బ్రహ్మరథోత్సవం జరిగింది. ఇందు కోసం అధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఉచిత రవాణా, భోజనం, తాగునీరు తదితర ఏర్పాట్లను అధికారులు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా కదిరి పట్టణంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. బాలికల కళాశాల ఆవరణలో నిర్వహించిన పౌరాణిక ప్రదర్శనకు వేలాది మంది హజరయ్యారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన చింతామణి, సత్యహరిశ్చంద్ర, రామాంజినేయుద్ధం నాటకాలు ఆకట్టు-కున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన కళాకారులు తమ ప్రదర్శ నతో ఆకట్టుకున్నారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సహకారంతో నిర్వహించిన ఈ పౌరాణిక నాటక ప్రదర్శన, హరికథా కాలక్షేపం ఆకట్టుకొంది.

# త్వరలో పోలీస్ ఖాళీల భర్తీ: అనిత

**అమరావతి,మార్చి20(సమయజ్యోతి):**

త్వరలో 10,762 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేస్తామని హోం మంత్రి అనిత అసెంబ్లీలో తెలిపారు. రాష్ట్రంలో 16,862 కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. త్వరలో 6,100 ఉద్యోగాల నియామకం పూర్తవుతుందన్నారు. మిగిలిన 10, 762 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అనుమతి రాగానే రిక్రూట్‌మెంట్ పక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. పోలీసులు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10-15 లక్షలు కుటుంబానికి ఇచ్చేందుకు ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు.

# విశాఖ, తిరుపతిలో సినీ పరిశ్రమను అభివృద్ధి

## పరిశ్రమ అభివృద్ధికి త్వరలో కొత్త పాలసీ

## సినీ ప్రముఖులతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తాం

## సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి

**అమరావతి,మార్చి 20(సమయజ్యోతి):**

విశాఖపట్నం, తిరుపతిలో సినీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి త్వరలో కొత్త పాలసీ తీసుకురాబోతున్నట్టు చెప్పారు. సినీ ప్రముఖులతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. విశాఖపట్నంలో సినీపరిశ్రమ అభివృద్ధి, గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాభివృద్ధిపై మండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖలో చలన చిత్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్న మంత్రి... కూటమి ప్రభుత్వం రాగానే సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సినీ పరిశ్రమకు చెందిన పెద్దలతో చర్చించారని, హైదరాబాద్ తరహాలో స్టూడియోలను రాష్ట్రంలో ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినట్లు- తెలిపారు. ఏపీ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అద్భుతమైన లొకేషన్లు ఉన్నాయని, స్టూడియోలు నిర్మిస్తే ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని నిర్మాతలను చెప్పినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం ద్వారా లేక పీపీపీ మోడ్‌లో స్టూడియోల నిర్మాణానికి సహకారం అందిస్తామన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియోకు గతంలో 34 ఎకరాలు కేటాయించగా.. గత ప్రభుత్వం ఇందులో 15 ఎకరాలు లేఅవుట్లు- వేసి ఇతర అవసరాలకు మళ్లించిందన్నారు. రాబోయే రోజుల్లో 34 ఎకరాలను సినీ పరిశ్రమకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన ప్రాంతాలకు సంబంధించి 1/70 చట్టాన్ని సవరించే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, గిరిజనుల భాగస్వామ్యంతో పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

# ప్రయాణికులకు దక్షిణమధ్య రైల్వే శుభవార్త

## వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్,మార్చి20(సమయజ్యోతి):**

ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. వేసవి సందర్భంగా 26 స్పెషల్ వీక్లీ - ట్రైన్స్‌ను నడిపించనున్నట్లు- ప్రకటించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టు-కొని చర్లపల్లి-కన్యాకుమారి-చర్లపల్లి మధ్య వీక్లీ రైళ్లను నడిపించనున్నట్లు- పేర్కొంది. చర్లపల్లి నుంచి కన్యాకుమారి (07230) రైలు ఏప్రిల్ 2వ తేదీ నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారం అందుబాటు-లో ఉంటు-ందని చెప్పింది. ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. వేసవి సందర్భంగా 26 స్పెషల్ వీక్లీ -ట్రైన్స్‌ను నడిపించనున్నట్లు- ప్రకటించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టు-కొని చర్లపల్లి-కన్యాకుమారి-చర్లపల్లి మధ్య వీక్లీ రైళ్లను నడిపించనున్నట్లు- పేర్కొంది. చర్లపల్లి నుంచి కన్యాకుమారి (07230) రైలు ఏప్రిల్ 2వ తేదీ నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారం అందుబాటు-లో ఉంటు-ందని చెప్పింది. అదే రోజు రాత్రి 9.50 గంటలకు రైలు బయలుదేరి.. రెండోరోజు ఉదయం 2.30 గంటలకు గమ్యస్థానం చేరుకుంటు-ందని.. కన్యాకుమారి-చర్లపల్లి (07229) రైలు ఏప్రిల్ 4 నుంచి జూన్ 27 వరకు ప్రతి శుక్రవారం రాకపోకలు సాగిస్తుందని తెలిపింది.

# కోలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

## మహిళలు మృతి

**మెదక్,మార్చి20(సమయజ్యోతి):**

మెదక్ జిల్లా పెద్దశంకరం పేట మండలం కోలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. కోలపల్లి వద్ద ఆగి ఉన్న పర్యాటకుల బస్సును ఓ డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతిచెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. అయితే బస్సులో ఉన్నవారు కిందకు దిగడంతో భారీ ప్రాణనష్టం తప్పింది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం నుంచి 40 మంది పర్యాటకులు టూరిస్టు బస్సులో తీర్థయాత్ర చేస్తున్నారు. ఈ క్రమంలో షిర్డీ నుంచి శ్రీశైలం వెళ్తున్నారు. అయితే గురువారం తెల్లవారుజామున బస్సు డ్రైవర్ చాయ్ తాగేందుకు కోలపల్లిలో ఓ హోటల్ వద్ద బస్సు నిలిపారు. వెనుకనుంచి వచ్చిన ఓ డీసీఎం.. బస్సుపైకి దూసుకెళ్లింది. దీంతో బస్సు వద్దే నిల్చున్న ఓ మహిళ అక్కడికక్కడే మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను జోగిపేటలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ మరో మహిళ చనిపోయారు. మిగిలినవారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మృతులను నారాయణమ్మ (50), సూరప్పమ్మ (62)గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పాత ఆత్మీయులను కలిసిన మంత్రి సీతక్క.

**బయ్యారం,సమయజ్యోతి,మార్చ్ 20.**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమలలో పాల్గొన్న శిశు సంక్షేమ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి దాసరి సీతక్క ని మర్యాదపూర్వకంగా కలిసిన తుడుం దెబ్బ మండల అధ్యక్షులు అలెన్ కృష్ణ.రాష్ట్రంలో ఎస్టీ వర్గీకరణ చేపట్టాలని అలెం కృష్ణ మంత్రి దానసరి సీతక్క ను కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేసిన విధంగా రాష్ట్రంలో ఎస్టీ వర్గీకరణ కూడా చేపట్టాలని మంత్రి ని కోరారు.వర్గీకరణ చెయ్యని యెడల తుడుం దెబ్బ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

# దొంగల్లాగా రావాల్సిన అవసరమేముంది

## దొంగతనంగా సంతకాలు చేసి వెళితే ఎలా

## సభకు రాకుండా..సంతకాలు చేయడం సబబేనా

## ప్రజలు ఎన్నుకుంది ఇందుకేనా?

## అసెంబ్లీలో వైకాపా సభ్యుల తీరుపై స్పీకర్ అసహనం

**అమరావతి,మార్చి20(సమయజ్యోతి):**

వైకాపాకు చెందిన ఎమ్మెల్యేలు శాసనసభకు రాకుండా సంతకాలు చేస్తుండటంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరవడం మీరెవరైనా చూశారా? అంటూ సభ్యులను స్పీకర్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సభ్యులు సభకు సగౌరవంగా హాజరుకావాల్సి ఉందన్నారు. వైకాపా సభ్యులు ఎవరికీ కనపడకుండా దొంగచాటుగా వచ్చి రిజిస్టర్‌లో సంతకాలు చేయాల్సిన పనేముందని అసహనం వ్యక్తం చేశారు. అలా వచ్చి వెళ్లడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. ఎన్నికైన వారు సభకు రావాలి. ప్రజల సమస్యలపై చర్చించాలి. ప్రజలు ఎన్నుకుందే అందుకు అని గుర్తించాలని స్పీకర్ అన్నారు. ఈ మేరకు అసెంబ్లీలో సభ్యుల హాజరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక ప్రకటన చేశారు. ఈ సమావేశంలో 25 ప్రశ్నలకు సమాధానాలు రాలేదని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలు వేయడం వల్ల మరో ఇద్దరు మెంబర్లు అడగడానికి ఇబ్బంది వస్తోందన్నారు. ఇది సమంజసం కాదని.. ప్రశ్నలు అడగడానికి వారు సభలో ఉండడం లేదని.. ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. సభ్యులు సభకు రావాలని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయిన సభ్యులు సగౌరవంగా సభకు రావాలని సూచించారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ సభ్యుల తీరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ సభ్యులు దొంగల్లా సభకు వస్తున్నారని, సంతకాలు పెట్టి వెళుతున్నారని మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. రిజిష్టర్‌లో సంతకాలు చేసిన వారు సభలో తనకు కనిపించలేదని అయ్యన్న పాత్రుడు అన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారని, మొఖం చాటేయడం ఎందుకని సభాపతి అయ్యన్న వైఎస్సార్‌సీపీ సభ్యులను ఉద్దేశించి ప్రశ్నించారు. దొంగల్లా వచ్చి సంతకాలు చేసి వెళ్లడం ఏంటన్నారు. హాజరు పట్టికలో సంతకాలు చేసి సభకు రాకపోవడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. వై బాల నాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, రేగం మత్స్యలింగం, విరూపాక్షి, దాసరి సుధ, అమరనాథ రెడ్డి, విశ్వేశరరాజులు తదితరులు ఇలా సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగం తరువాత వేర్వేరు రోజుల్లో వారు సంతకాలు చేసి వెళ్లినట్టు- తెలుస్తోందన్నారు. మీకు ఓట్లేసిన ప్రజలకు ఇలా చేసి తలవంపులు తేవద్దని కోరుతున్నామని అయ్యన్న పాత్రుడు అన్నారు. దొంగల్లా వచ్చి సంతకాలు పెట్టాల్సిన అవసరం వైఎస్సార్‌సీపీ సభ్యులకు లేదని, వారు గౌరవంగా సభకు వచ్చి మాట్లాడవచ్చు కదా అని స్పీకర్ అయ్యన్న అన్నారు. ప్రశ్నలు అడిగి కొంతమంది సభ్యులు సభలో లేకుండా వెళ్లిపోతున్నారని, దీని వలన అసలు ప్రశ్నలు అడగాల్సిన సభ్యులు అవకాశం కోల్పోతున్నారని ఆయన అన్నారు. ఇటువంటి సంప్రదాయం మంచిది కాదన్నారు. అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసిన 7 గురి ఎమ్మెల్యేల పేర్లను సభాపతి అయ్యన్న పాత్రుడు సభలో చదివి వినిపించారు. వైకాపా సభ్యులు బాలనాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, మత్స్యలింగం, విరూపాక్ష, విశ్వేశ్వరరాజు, ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, దాసరి సుధ తదితరులు సంతకాలు చేసినట్లు తేలిందని స్పీకర్ చెప్పారు. గవర్నర్ ప్రసంగం తర్వాత వీరెవరూ సభకు హాజరు కాలేదన్నారు. వేర్వేరు తేదీల్లో వీరు రిజిస్టర్‌లో సంతకాలు చేసినట్టు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. హాజరుపట్టీలో వారి సంతకాలు ఉన్నా వాళ్లు సభకు వచ్చినట్టు స్పీకర్‌గా తాను గుర్తించలేదన్నారు. ఓటేసి గెలిపించిన ప్రజలకు తలవంపులు తేవొద్దంటూ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు.

# ముందుకు సాగాల్సి ఉంది.

## పథకాల పేర్ల మార్పులు

## రాజకీయ రచ్చ చేస్తున్న నేతలు

**విశాఖపట్టణం,మార్చి20(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్‌లో పేర్లమార్పు వివాదం మరోసారి రాజకీయరచ్చ రేపుతోంది. మొన్న హెల్త్ యూనివర్సిటీ- ..నిన్న కడప జిల్లా..తాజాగా విశాఖ క్రికెట్ స్టేడియం..ఇలా పేర్లను తొల గించడంపై వైరాపా ఆందోళనలకు దిగుతోంది. ఇందులో విశాఖ స్టేడియం ఇప్పుడు పేరు మార్చుకుంది. గతంలో హెల్త్ వర్సిటీకి ఎన్నో ఏళ్లుగా ఎన్టీఆర్ పేరు ఉండేది. జగన్ దానిని కెటికి వైఎస్ పేరు తగిలించారు. కడప జిల్లాను కేవలం వైఎస్సార్ జిల్లాగా చేశారు. ఇక్కడ ప్రజల సెంటిమెంట్‌ను దెబ్బతీసారు. జగన్ అధికారంలోకి రాగానే కూల్చివేతలతో మొదలు పెట్టారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భవనాన్ని కూల్చారు. ఇలా ప్రభుత్వాలు ప్రజల సొమ్ముతో ఆడుకుంటున్నాయి. ఇష్టారాజ్యంగా పేర్లు మారుస్తున్నారు. దీనికి స్వస్తి పలకాల్సి ఉంది. అందుకే ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం వైఎస్సార్ కడప జిల్లాగా మార్చింది., ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరును యధాతథంగా మార్చేసింది. ప్రభుత్వం. అటు- పథకాలకు..ఇటు- కట్టడాలకు దివంగత సీఎం వైఎస్ పేరు తొలగించడంపై వైసీపీ మండిపడు తోంది... ప్రభుత్వ తీరును నిరసిస్తూ విశాఖలో ఆందోళనకు పిలుపు నిచ్చింది.. దీంతో అక్కడ వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కార్యకర్తలు వైఎస్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఇటీవలే వైయస్‌ఆర్ జిల్లా పేరును వైయస్‌ఆర్ కడప జిల్లాగా..వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ- పేరును తాడిగడప మున్సిపాలిటీగా మార్పు చేస్తూ ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది... ఇప్పుడు తాజాగా విశాఖలోని డాక్టర్ వైఎస్‌ఆర్ ఏసీబీ వీడీసీఎం స్టేడియం పేరులో..వైఎస్‌ఆర్ పేరు మాయమయింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నాగార్జున యూనివర్సిటీలో వైఎస్ విగ్రహాన్ని తొలగించారని.. బాపట్లలో వైఎస్సార్ విగ్రహాన్ని తగల బెట్టారని వైసీపీ నేతలు ఆరో పిస్తున్నారు.. విశాఖలోని స్టేడియంకు వైఎస్‌ఆర్ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ నేడు స్టేడియం దగ్గర ఆందోళనకు దిగారు. ఏపీలో అధికారం మారినప్పుడల్లా పేర్ల మార్పుపై రాజకీయ రచ్చ కొనసాగు తోంది. గతంలో విజయవాడ లోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ- పేరును వైసీపీ ప్రభుత్వం వైయస్సార్ హెల్త్ వర్సిటీగా మార్చింది. ఇది కావాలని చేసి లేని రచ్చను చేసింది. అధికారంలోకి రాగానే తిరిగి ఎన్టీఆర్ పేరును హెల్త్‌వర్సిటీకి పెట్టింది కూటమి ప్రభుత్వం. విశాఖ సీతకొండ హిల్‌వ్యూ పాయింట్‌ను గత వైసీపీ ప్రభుత్వం.. వైయస్ పేరు పెట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనికి అబ్దుల్ కలామ్ వ్యూ పాయింట్‌గా పేరు మార్చింది. 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ హయాంలో అమలైన పలు పథకాల పేర్లను మార్చేసింది జగన్ ప్రభుత్వం.. జగనన్న, వైఎస్‌ఆర్ పేర్లతో పథకాలను అమలు చేసింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్, వైఎస్‌ఆర్ పేర్లతో ఉన్న పథకాలకు కొత్త పేర్లు పెట్టింది. జగనన్న అమ్మఒడి పేరును తల్లికి వందనంగా మార్చగా.. జగనన్న విద్యా కానుక పథకాన్ని 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' అని పేరు పెట్టారు. అలాగే, జగనన్న గోరుముద్దను 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం'గా మార్పు చేశారు. జగనన్న ఆణిముత్యాలును 'అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం'గా మార్చింది ప్రభుత్వం. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనల పథకాల పేర్లను 'పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్'గా మార్చారు. జగనన్న విద్యాదీవెన పథకం 'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి'గా మార్చింది కొత్త ప్రభుత్వం. అలాగే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేరు కాస్తా.. ఎన్టీఆర్ ఆరోగ్య భరోసాగా మారింది. రాష్ట్రంలో వైఎస్ పేరు కనిపిస్తే కూటమి పార్టీలకు భయం పుడు తోందని..అందుకే ఇలాంటి చర్య లకు దిగుతున్నారని వైసీపీ మండిపడుతోంది.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

## టెలీఅవీవ్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు

## తాజాగా 70 మంది మృతి చెందినట్లు అంచనా

**గాజా,మార్చి20(సమయజ్యోతి):**

ఇజ్రాయెల్, హమాస్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా టెల్‌అవీవ్ దళాలు మరోసారి వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో అనేకమంది మృతి చెందినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం గాజాపై ఐడీఎఫ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 70 మంది మృతి చెందినట్లు- స్థానిక అధికారులు తెలిపారు. ఇందులో ఓ మహిళతో సహా అనేక మంది చిన్నారులు ఉన్నట్లు- వెల్లడించారు. ఇక, ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ గాజాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. బందీలందరినీ తిరిగివ్వడానికి ఇదే చివరి అవకాశమని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటు-ందని పేర్కొన్నారు. మరోవైపు.. నెట్జారిమ్ నడవాలో కొంత భూభాగాన్ని టెల్‌అవీవ్ స్వాధీనం చేసుకుంది. ఇక్కడినుంచి పాలస్తీనావాసుల కదలికలను నియంత్రించే వెసులుబాటు- దానికి దక్కింది. మంగళవారం గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో 400 మందికి పైగా మృతిచెందగా.. అనేకమంది గాయపడ్డారు. మృతుల్లో చిన్నారులు, మహిళలే ఎక్కువమంది ఉన్నారు. ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో మార్పులు చేయడానికి హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించానని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోందని, యుద్ధ లక్ష్యాలను సాధించడానికి గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దాడులు చేస్తోందని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటినుంచి హమాస్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటు-ందని తెలిపారు. ఈ దాడులను హమాస్ తీవ్రంగా ఖండించింది. టెల్‌అవీవ్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని మిలిటెంట్ సంస్థ హెచ్చరించింది.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు కాల్పుల మోత

## పలువురు మావోలు మరణించినట్లు సమాచారం

**రాయపూర్,మార్చి20(సమయజ్యోతి):**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం మరోసారి కాల్పులతో దద్దరిల్లుతోంది. గురువారం బీజాపుర్-దంతెవాడ సరిహద్దులో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో పలువురు మావోయిస్టులు మృతి చెందారని సమాచారం. బీజాపూర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న దట్టమైన అడవుల్లో భద్రతా బలగాలు నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఇందులో భాగంగా జిల్లాల నుంచి సంయుక్త బలగాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు- పోలీసులు వర్గాలు తెలిపాయి. బీజాపుర్ జిల్లాలోని గంగలూరు ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారని సమాచారం అందడంతో బలగాలను పంపినట్లు- ఎస్పీ జితేంద్రయాదవ్ వెల్లడించారు. ఇప్పటికీ కాల్పులు కొనసాగుతున్నాయని, భద్రతా సిబ్బంది వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. మరోవైపు నారాయణపూర్ జిల్లాలో ఐఈడీ పేలడంతో సిబ్బందిలో ఒకరు గాయపడ్డారు.

# తిరుమల క్యూలైన్ వద్ద ఘర్షణ

## పరస్పరం వాగ్వాదంలో ఒకరికి గాయాలు

**తిరుమల,మార్చి 20(సమయజ్యోతి):**

తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చిన భక్తుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అది కాస్తా ఘర్షణగా మారింది.చివరకు ఓ భక్తుడు ఆసుపత్రి పాలయ్యాడు. గురువారం తిరుమలలోని సీఆర్వో కార్యాలయం వద్ద భక్తులు క్యూ లైన్‌లో నిల్చున్నారు. ఆ క్రమంలో తన కుమారుడిని తోసిన వ్యక్తిపై అతడి తండ్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆ క్రమంలో ఇద్దరి మధ్య మాట మాట పెరిగింది. దీంతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. అదే సమయంలో క్యూ లైన్‌లోని వ్యక్తులంతా కలిసి... యువకుడి తండ్రిని కొట్టారు. దీంతో ఆగ్రహించిన ఆ తండ్రి.. తన చేతిలోని గాజు బాటిల్‌తో ఎదుటి వ్యక్తిపై దాడి చేశాడు. తలకు తీవ్ర గాయం కావడంతో.. తోటి భక్తుడు ఆసుపత్రి పాలయ్యారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న టీటీడీ విజిలెన్స్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ క్రమంలో జరిగిన ఘటనపై ఆరా తీశారు. అనంతరం గాజు సీసాతో దాడి చేసిన వ్యక్తిని వారు అదుపులోకి తీసుకున్నారు. అయితే దాడి కారణంగా ఆసుపత్రిలో చేరిన వ్యక్తికి ప్రాణాపాయం లేదని.. అయితే బలమైన గాయం అయితే అతడికి తగిలిందని వైద్యులు వెల్లడించారు.

# చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

## లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పుస్కారం అందచేత-చిరుకు తమ్మడిగా పుట్టినందుకు గర్విస్తున్నా

## అన్నయ్యకు అభినందనలు తెలిపిని పవన్ కళ్యాణ్



**హైదరాబాద్,మార్చి20(సమయజ్యోతి):**

ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)- 'అవుట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. 156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే.. దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించింది. చిరుకు ఈ పురస్కారం రావడంపై పవన్‌కల్యాణ్ ఆనందం వ్యక్తంచేశారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం చిరంజీవి కీర్తిని మరింత పెంచిందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ జ్ కానిస్టేబుల్



కుమారుడిగా జీవితం మొదలుపెట్టి.. స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో మెగాస్టార్‌గా ఎదిగారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తున్నారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్వంగా ఉంది. ఆయన్ని అన్నయ్యగా కంటే తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయం లో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి మా అన్నయ్య. నా జీవితానికి హీరో చిరంజీవి. తన సేవాగుణంతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటు మరెంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాయం చేశారు ప్రతిభ ఉంటే ఎవరైనా ఏ రంగంలోనైనా రాణించవచ్చు అనడానికి ఉదాహరణగా నిలిచారు. చిరంజీవి సమాజానికి అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారం కూడా అందించింది. తనకు యూకే పార్లమెంట్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిన వార్త నాకెంతో సంతోషాన్ని కలిగించింది. ఈసందర్భంగా చిరంజీవికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకొని మా అందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటు-న్నాను. ఆ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందుమిశ్రాకు ప్రత్యేక ధన్యవాదాలు' అని పవన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# వర్షాకాలానికి ముందే కాలువల్లో పూడికతీత

## అధికారులకు మున్సిపల్ శాఖ కార్యదర్శి ఆదేశాలు

**అమరావతి,మార్చి 20(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాలతో మున్సిపాలిటీల్లో స్వచ్ఛతపై ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లతో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభానికి ముందే అన్ని డ్రెయిన్లలో సిల్ట్ తొలగించాలి అని సూచించారు. సిల్ట్ తొలగింపుపై ప్రతి వారం నివేదికలు పంపించాలి అని తెలిపారు. చెత్త డంపింగ్ సైట్లలో ఉన్న చెత్తను పూర్తిగా తొలగించి సీసీటీ-వీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాట్లు చేయాలి అని పేర్కొన్నారు. ఇక, సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ వాడకంపై కఠినంగా వ్యవహరించాలి అని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ-లో ఖచ్చితంగా ఒక మోడల్ స్వర్ణాంధ్ర పార్క్ ఏర్పాటు- చేయాలి అని చెప్పారు. పచ్చదనం, పార్కుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి అని పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్రా ప్రచారాన్ని నిజమైన ప్రజల కార్యక్రమంగా రూపొందించాలి ఐఏఎస్ అధికారి సురేష్ వెల్లడించారు.

# వల్లభనేని వంశీ బెయిల్ తీర్పు నేటికి వాయిదా

**విజయవాడ,మార్చి 20(సమయజ్యోతి):**

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ బెయిల్ పై తీర్పు శుక్రవారానికి వాయిదా పడింది. సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో బెయిల్ ఇవ్వాలని వంశీ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పు రేపు తుది తీర్పు వెల్లడిస్తామని కోర్టు తెలిపింది.మరోవైపు, గన్నవరం టీ-డీపీ ఆఫీసుపై దాడి కేసులో వల్లభనేని వంశీని ప్రశ్నించేందుకు ఐదు రోజుల పాటు- తమ కస్టడీకి ఇవ్వాలని సీఐడీ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన విజయవాడ సీఐడీ న్యాయస్థానం మూడు రోజుల పాటు- పోలీస్ కస్టడీలో విచారణ చేసేందుకు పర్మిషన్ ఇచ్చింది. కాగా, ఈ కేసులో ఆ71గా ఉన్న వంశీ ఇప్పటికే రిమాండ్ లో ఉన్నారు.

# వెలుగుబండ జలాలలతోనే సమస్యకు పరిష్కారం

## మార్కాపురం జిల్లా

## హామీని నిలబెట్టుకోవాలి

**మార్కాపురం,మార్చి 20(సమయజ్యోతి):**

ఏడారిగా మారుతున్న పశ్చిమ ప్రకాశంలో వెలుగొండ జలాలు పారించడం ఒకటే మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు పేర్కొన్నారు. దీంతోపాటు ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణం ప్రభుత్వమే నిర్మించాలన్నారు. మార్కాపురం జిల్లా చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఓట్లు సీట్లు కోసమే ఈ ప్రాంత ప్రజలను వాడుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు ఈ ప్రాంతంలో పర్యటించిన చంద్రబాబు ఎన్నో హామీలు ఇచ్చారన్నారు. ఆ హామీలు ఏ ఒక్కటి నెరవేర్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ప్రభుత్వానికి పది నెలల సమయం ఇచ్చిన చిన్న పని కూడా చేయలేదన్నారు. ఇటీవల మార్కాపురం విచ్చేసిన చంద్రబాబు ఎలాంటి ప్రకటన చేయకుండానే వెళ్లిపోయారన్నారు. వెలిగొండ ఇతర అంశాలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు.



# విడాకులు తీసుకున్న చాహల్, ధనశ్రీ

## విడాకులు మంజూరు చేసిన బాంద్రా ఫ్యామిలీ కోర్టు

## ధన శ్రీకి రూ.4.75 కోట్లు భరణం చెల్లింపు

భారత స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకున్నారు. ముంబయిలోని బాంద్రా ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసినట్లు చాహల్ తరఫు న్యాయవాది నితిన్ కుమార్ గుప్తా వెల్లడించారు. విడాకుల పిటిషన్ విచారణ కోసం చాహల్, ధనశ్రీ గురువారం కోర్టుకు వచ్చారు. అయితే విడాకులు కోరుతూ ఈ జంట ఫిబ్రవరి 05న ఫ్యామిలీ కోర్ట్?ను ఆశ్రయించింది. తాము పరస్పర అంగీకారంతో విడిపోతున్నందు వల్ల 6 నెలల కూలింగ్ పీరియడ్?ను మినహాయించాలని కోర్టును కోరింది. దీనిని ఫ్యామిలీ కోర్టు తిరస్కరించింది. దీంతో ఈ జంట బాంబే హై కోర్టును ఆశ్రయించగా, పరస్పర అంగీకారం ఉన్నప్పుడు విరామ గడువు అవసరం లేదని ఇటీవల రద్దు చేసింది. విడాకుల పిటిషన్‌పై గురువారం నాటికి నిర్ణయం తీసుకోవాలని ఫ్యామిలీ కోర్టును ఆదేశించింది. ఈ క్రమంలో విచారణ చేపట్టిన కోర్టు చాహల్, ధనశ్రీకి విడాకులు మంజూరు చేసింది. అలాగే ధన శ్రీకి భరణం కింద రూ.4.75 కోట్లు ఇవ్వడానికి చాహల్ అంగీకరించినట్లు సమాచారం. ఈ మొత్తంలో చాహల్ ఇప్పటికే రూ. 2.37 కోట్లు చెల్లించినట్లు తెలుస్తోంది. కూలింగ్ పీరియడ్ పిటిషన్‌ను తోసిపుచ్చినందున భరణం కింద చెల్లించాల్సిన మిగతా మొత్తాన్ని న్యాయస్థానం పరిగణనలోకి తీసుకోవడం లేదని పేర్కొంది. చాహల్, ధనశ్రీ వివాహం 2020లో జరిగింది. సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉండే ఈ జంట గతంలో పెట్టిన పోస్టులు అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. సామాజిక మాధ్యమాల్లో వీరిద్దరూ ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం, ధనశ్రీ తన పేరు నుంచి చాహల్ పదాన్ని తొలగించడం వల్ల వీరు విడిపోతున్నారని వార్తలొచ్చాయి. తాజాగా వారిద్దరికి విడాకులు మంజూరయ్యాయి. కాగా, మార్చి 21నుంచి చాహల్ ఐపీఎల్? టోర్నమెంట్?లో బిజీగా ఉండనున్నాడు. ఈ సీజన్?లో చాహల్ పంజాబ్ కింగ్స్? ఫ్రాంచైజీకి ఆడనున్నాడు. గతేడాది జరిగిన మెగావేలంలో పంజాబ్? రూ.18 కోట్ల భారీ ధరకు చాహల్?ను కొనుగోలు చేసింది.

# గాయాలతో ఐపీఎల్ కు దూరమైన పలువురు క్రికెటర్లు

క్రికెట్ ప్రపంచంలో ఐపీఎల్ కు ఉన్న క్రేజ్ గురించి అందరికీ తెలిసిందే. జీవితంలో ఒక్కసారైనా ఈ మెగాటోర్నీలో ఆడదామని ప్రపంచంలోని అందరు క్రికెటర్లు కలలు కంటుంటారు. దీని కోసం వందల సంఖ్యలో ఐపీఎల్ వేలంలో పేర్లు నమోదు చేసుకుంటారు. అయితే లక్కు మాత్రం కొందరినే వరిస్తుంది. అలా వరించిన వారికి కూడా లక్కు ఒక్కోసారి కలిసి రాదు. గాయాల బారిన పడి సీజన్ కు మిస్ అవుతుంటారు.సౌతాఫ్రికాకు చెందిన లీజాడ్ విలియమ్స్ ఈ ఏడాది ఐపీఎల్ మిస్ కానున్నాడు. గాయం కారణంగా తను మెగాటోర్నీ నుంచి తప్పుకున్నాడు. ముంబై ఇండియన్స్ రూ.75 లక్షలకు అతడిని కొనుగోలు చేయగా, ఇప్పుడు అతను దూరమయ్యాడు. అతని స్థానంలో సౌతాఫ్రికాకే చెందిన కార్బిన్ బోష్ ను ముంబై జట్టులోకి తీసుకుంది. గతంలో బోష్.. రాజస్థాన్ రాయల్స్ తరపున నెట్ బౌలర్ గా సేవలందించాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో కుడి కాలి బొటనవేలి గాయానికి గురయ్యాడు ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ బ్రైడెన్ కార్స్. వేలంలో అతడిని రూ.1 కోటికి సన్ రైజర్స్ హైదరాబాద్ కొనుగోలు చేసింది. కార్స్ దూరం కావడంతో సౌతాఫ్రికా ఆల్ రౌండర్ వియాన్ ముల్డర్ ను జట్టులోకి తీసుకుంది. తనను రూ.75 లక్షలకు సన్ రైజర్స్ కొనుగోలు చేసింది. ఆఫ్ఘనిస్తాన్ స్పిన్ సంచలనం ఈ సారి ఐపీఎల్ వేలంలో అనూహ్య ధర పలికాడు. రూ.4.80 కోట్లకు ముంబై ఇండియన్స్ అతడిని కొనుగోలు చేసింది. అయితే బ్యాడ్ లక్ తో తను గాయపడ్డాడు. అతని స్థానంలో ఆఫ్ఘనిస్తాన్ కే చెందిన ముజీబుర్ రహ్మాన్ ను ముంబై రూ.2 కోట్లతో జట్టులోకి తీసుకుంది. ఇండియన్ పేస్ సంచలనం ఉమ్రాన్ మాలిక్ కూడా గాయం బారిన పడ్డాడు. మెగాటోర్నీకి కేవలం వారం ముంగిట తను గాయపడి, టోర్నీకి దూరమయ్యాడు. రూ.75 లక్షలతో తనను కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు కొనుగోలు చేసింది. అయితే గాయంతో అతను అందుబాటులో లేకుండా పోవడం నిజంగా విచారించతగినదే. గత సీజన్ లో తను అంతంతమాత్రంగానే రాణించాడు. ఐపీఎల్ 2024లో కేవలం ఒక్క మ్యాచ్ సన్ రైజర్స్ తరపున ఆడాడు. అతని స్థానంలో చేతన సకారియాను కేకేఆర్ కొనుగోలు చేసింది. ఇక ఐపీఎల్ 2025 ఈనెల 22 నుంచి ప్రారంభమవుతుంది. తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్స్ కోల్ కతా నైట్ రైడర్స్ తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో ఈ మ్యాచ్ జరుగుతుంది





# మైదానంలో నాకు అండగా నిలవండి

## ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా

ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తమ అభిమానులకు ఓ అభ్యర్థన చేశాడు. ఈ సారి తాను మైదానంలోకి అడుగు పెట్టినప్పుడు హేళన చేయకుండా అండగా నిలవాలని కోరాడు. బ్యాటింగ్ చేసే సమయంలో.. టాస్ సందర్భంగా మైదానంలోకి వచ్చినప్పుడు తనను ఎంకరేజ్ చేయాలని రిక్వెస్ట్ చేశాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో హార్దిక్ పాండ్యాను సొంత అభిమానులే గేలి చేసిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మను కాదని ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలను హార్దిక్ పాండ్యాకు కట్టబెట్టడాన్ని వారు జీర్ణించుకోలేకపోయారు. సీజన్ మొత్తం అతనిపై విమర్శలు గుప్పించారు. టాస్ సమయంలో.. బ్యాటింగ్ చేసేటప్పుడు రోహిత్ అని గట్టిగా అరుస్తూ దారుణంగా అవమానించారు. కెప్టెన్సీ ఆఫర్‌తోనే గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్‌లోకి వచ్చాడని, హార్దిక్ కారణంగానే రోహిత్ సారథ్యం కోల్పోయాడని ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. ఆ సీజన్‌లో ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమై పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది.

సొంత అభిమానుల చేత ఘోర అవమానానికి గురైన హార్దిక్ పాండ్యా తీవ్ర మానసిక క్షోభను అనుభవించాడు. ఈ విపత్కర పరిస్థితుల నుంచి అద్భుతంగా పుంజుకొని టీమిండియా టీ20 ప్రపంచకప్ 2024, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు ముంబై ఇండియన్స్ కూడా హార్దిక్ పాండ్యానే కెప్టెన్‌గా కొనసాగించింది. ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు మీడియాతో మాట్లాడిన హార్దిక్ పాండ్యా అభిమానులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. 'నేను బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు నన్ను ప్రోత్సహించండి. నేను సిక్స్ కొట్టినప్పుడు గట్టిగా అరుస్తూ మరింత మద్దతు తెలపండి. టాస్ కోసం వచ్చినప్పుడు.. బౌలింగ్ చేస్తున్నప్పుడు కూడా నాకు అండగా నిలవండి. వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్ జెర్సీ కలర్ తప్పా మరే రంగును చూడకూడదనుకుంటున్నా. మిమ్మల్ని నేను కోరేది ఒక్కటే.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలు గతేడాది అతనికి జరిగిన అవమానాన్ని మరిచిపోలేదనే విషయాన్ని సూచిస్తున్నాయి. నిషేధం కారణంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరమయ్యాడు. అతని స్థానంలో సూర్యకుమార్ యాదవ్ జట్టును నడిపించనున్నాడు.



# ఐపీఎల్ కప్పు కోసం రికీ పాంటింగ్ పూజలు!

ఐపీఎల్ 2025 కోసం అన్ని టీమ్స్ ప్రాక్టీస్ చేస్తుంటే ఓ టీమ్ మాత్రం పూజలు చేస్తోంది. అది కూడా ఏ సాధారణ పూజలు కాదు.. పెద్ద పెద్ద హోమాల రేంజ్‌లో చేస్తున్నారు. ఆ పూజలు చూస్తే ప్రత్యర్థులు కూడా భయపడి వారితో మ్యాచ్‌లు ఓడిపోయేలా ఉన్నాయి. పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ పుట్టినప్పటి నుంచి ఆడుతన్నా.. ఒక్కసారి కూడా ట్రోఫీ గెలవలేదు. వారితో పాటు ఢిల్లీ క్యాపిటల్స్, ఆర్సీబీ కూడా కప్పు కొట్టకపోయినా.. వాళ్లకున్నంత ఫ్యాన్ బేస్ కూడా పంజాబ్‌కు లేదని చెప్పు కోవచ్చు. ట్రోఫీ గెలిచేందుకు వాళ్లు చాలా సార్లు టీమ్‌లను మార్చేశారు. కెప్టెన్లను ఎన్ని సార్లు మార్చారో లెక్కేలేదు. అలాగే అనేక సార్లు జెర్సీలు, జెర్సీ రంగులు, లోగోలు ఏకంగా టీమ్ పేరు కూడా మార్చుకున్నారు. ఎన్ని మార్చినా, ఏం చేసినా వాళ్లకు కప్పు మాత్రం రాలేదు. అయితే ఈ సారి మాత్రం కప్పు కచ్చితంగా కొట్టాలనే ఉద్దేశంతో ఏకంగా భారీ భారీ పూజలు కూడా చేస్తున్నారు.అయితే ఈ పూజలో పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లతో పాటు ఆ జట్టు హెడ్ కోచ్, ఆస్ట్రేలియా దిగ్గజ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పాల్గొన్నాడు. అక్కడున్న పూజారులు పూజలు చేయిస్తుంటే.. ఆయన పూజలో పాల్గొన్నారు. ఈ పూజలు చూస్తుంటే ఈ సారి కప్పు పంజాబ్ కొట్టేలా ఉందని అభిమానులు సరదాగా కామెంట్ చేస్తున్నారు. మరి ఈ పూజలు పంజాబ్ కింగ్స్‌కు ఎంత వరకు కలిసి వస్తాయో, వారికి మొదటి ఐపీఎల్ ట్రోఫీని అందిస్తాయో లేదో చూడాలి. ఇక పోతే పంజాబ్ కింగ్స్ టీమ్‌కు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా ఉన్న విషయం తెలిసిందే. ఓవరాల్‌గా పంజాబ్ టీమ్ కూడా బాగుంది.

# హెచ్ సీఏలో భారీ అవినీతి..

## రూ.90లక్షలకుపైగా నిధుల దుర్వినియోగం

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ)లో భారీ అవినీతి జరిగింది. ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియానికి సంబంధించి కొనుగోళ్లలో క్విడ్ ప్రోకో జరిగిందని తాజాగా ఈడీ జరిపిన విచారణలో తేలింది. రూ.90లక్షలకుపైగా నిధుల దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తోంది. అప్పటి హెచ్ సీఏ వైస్ ప్రెసిడెంట్, ట్రెజరర్ సురేందర్ అగర్వాల్ కుటుంబంతో ఈ కుంభకోణానికి సంబంధాలు ఉన్నట్లు తేలింది. క్రికెట్ బాల్స్, జిమ్ పరికరాలు, బకెట్ కుర్చీల కొనుగోళ్లలో క్విడ్ ప్రోకో జరిగినట్టు గుర్తించింది. కాంట్రాక్ట్ కంపెనీల నుంచి సురేందర్ అగర్వాల్ కుటుంబ సభ్యుల అకౌంట్లకు మనీలాండరింగ్ జరిగినట్టు ఆధారాలు గుర్తించింది. దీంతో సురేందర్ అగర్వాల్, ఆయన భార్య, కొడుకు, కోడలికి చెందిన రూ.51.29 లక్షల విలువైన ఆస్తులను సీజ్ చేసింది. ఈ మేరకు ఈడీ హైదరాబాద్ జోనల్ ఆఫీస్ తాజాగా ప్రకటన వెలువరించింది. భారత మాజీ కెప్టెన్ అజహరుద్దీన్ హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో వైస్ ప్రెసిండెంట్, ట్రెజరర్‌గా సురేందర్ అగర్వాల్ వ్యవహరించారు. వీరి హయాంలో 2019%-%2022 సంవత్సరాలకు గాను బీసీసీఐ నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో అవసరమైన క్రికెట్ బాల్స్, జిమ్ పరికరాలు, బకెట్ కుర్చీలు, అగ్నిమాపక పరికరాలు పర్చేజ్ చేశారు. అయితే ఈ నిధుల్లో భారీగా అక్రమాలు జరిగినట్టు అప్పటి ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్ట్‌లో వివరాలు బయటకు వచ్చాయి. దీంతో 2023 అక్టోబర్‌లో హెచ్‌సీఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఉప్పల్ పోలీసులు నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన ఈడీ.. మనీలాండరింగ్ కోణంలో నిధుల దుర్వినియోగంపై దర్యాప్తు చేసి, వివరాలు సేకరించింది. ఉప్పల్ స్టేడియానికి పరకరాల సప్లయ్ చేసేందుకు సారా స్పోర్ట్స్, ఎక్సలెంట్ ఎంటర్‌ప్రైజెస్, బాడీ డ్రెంచ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు కాంట్రాక్టులు ఇచ్చారు. సాధారణం కంటే కుట్రపూరితంగా అధిక ధరలతో లావాదేవీలు నిర్వహించడంతో, ఇలా అక్రమంగా వచ్చిన లాభాలు ఆయా కంపెనీల నుంచి సురేందర్ కుటుంబ సభ్యులకు బదిలీ అయ్యాయి. సురేందర్ భార్య పేరుతో ఉన్న కేబీ జ్యువెలర్స్‌కు, ఆయన కొడుకు అక్షిత్ అగర్వాల్ వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్లకు సారా స్పోర్ట్స్ అకౌంట్ నుంచి రూ.17 లక్షలు జమ అయ్యాయి. అలాగే మరో సంస్థ ఎక్సలెంట్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా అక్షిత్ అకౌంట్‌కు రూ. 21.86 లక్షలు డిపాజిట్ అయ్యాయి. అలాగే బాడీ డ్రెంచ్ ఇండియా అకౌంట్ నుంచి రూ. 52 లక్షలు బదిలీ అయ్యాయని దర్యాప్తులో తేలింది. ఇలా క్విడ్ ప్రో కో విధానంలో సురేందర్ కుటుంబ సభ్యులకు మొత్తం రూ. 90.86 లక్షలు చేరినట్టు ఆధారాలు సేకరించింది. దీని అధారంగా కేసు నమోదు చేసిన ఈడీ, దర్యాప్తు చేస్తోంది. అయితే తాజాగా ఈ కుంభకోణంపై క్రికెట్ ప్రేమికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే దేశవాళీలో హైదరబాద్ జట్టు ఆటతీరు అంతంతమాత్రమేనని, ఇక ఇలాంటి కుంభకోణాలతో అటు హైదరాబాద్, ఇటు తెలంగాణ పరువు మంట కలిసిందని వాపోతున్నరు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.





# మాతృత్వపు మాధుర్యం ఆస్వాదిస్తున్నా

## తల్లిగా షూటింగ్‌లో పాల్గొనడం సవాలే అంటున్న దీపిక

బాలీవుడ్ నటి దీపికా పదుకొణె గతేడాది ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తన బిడ్డతో కొంతకాలంగా సరదాగా గడిపిన దీపికా తిరిగి షూటింగ్‌లలో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిగా తన కుమార్తెతో సమయం గడపడం, చిత్రీకరణలో పాల్గొనడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఒక తల్లిగా చిత్రీకరణలో పాల్గొనడం అనేది ఎప్పుడూ సవాలే. ప్రస్తుతం నేను నా జీవితంలో మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నాను. ఇకపై షూటింగ్‌లలో పాల్గొనేందుకు సిద్ధమవ్వాలి. నా కుమార్తెకు తల్లిగా నా బాధ్యతలను నిర్వర్తిస్తూనే చిత్రీకరణల్లో పాల్గొనాలి. ఈ విషయంలో సలహాలు ఇచ్చేందుకు ఎంతోమంది మహిళలు ఉన్నారని నాకు తెలుసు. కానీ, ఇది నాకు అతిపెద్ద సవాలుగా కనిపిస్తోంది. దీన్ని ఎలా ఎదుర్కోవాలో ఆలోచిస్తున్నాను. కచ్చితంగా దీన్ని ఎదుర్కొంటాననే నమ్మకం నాకు ఉంది. మాతృత్వం అనేది గొప్ప అనుభూతి. ఇది నేను ఎంచుకొనే సినిమాలపై ప్రభావం చూపుతుందని నాకు తెలుసు. నేను తల్లి కాకముందు కూడా సినిమాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకున్నాను. ఇకపై కూడా అలానే తీసుకుంటాను' అని దీపికా చెప్పారు. దీపికా చివరిసారిగా 'సింగం అగైన్' లో శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అజయ్ దేవ్‌గణ్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్‌లు కీలకపాత్రలు పోషించారు. దీనితో పాటు- గతేడాది 'కల్కి 2898 ఏడీ'లో సుమతి పాత్రలో కనిపించి సందడి చేశారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.



## జాక్ చిత్రం నుంచి

# కిస్ సాంగ్ విడుదల

సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా.. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'జాక్' వైష్ణవి చైతన్య కథానాయిక. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాణంలో ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలోని కిస్ సాంగ్‌ను గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆసక్తికర విషయాలు పంచుకుంది. ప్రతి మనిషికి ఒక గోల్ ఉంటుంది. దాన్ని ఎలా సాధిస్తామనేది ముఖ్యం. అదే ఈ సినిమాలో చూపించారు. ఆడియన్స్‌కు వినోదాన్ని పంచడమే మా ముఖ్య ఉద్దేశం. 'ఆరెంజ్' సినిమాలో ఒక పాత్రలో నటించాను. ఇన్నేళ్ల తర్వాత బొమ్మరిల్లు భాస్కర్‌తో పని చేయడం అప్పటి రోజుల్ని గుర్తు చేసిందని సిద్ధూ జొన్నలగడ్డ అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ప్రతి హీరో కెరీర్‌లో ఒక ప్రత్యేక పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నా కెరీర్‌కు టిల్లు పాత్ర అలా గుర్తుండిపోతుంది. రామ్‌చరణ్‌తో కలిసి 'ఆరెంజ్' సినిమాలో నటించాను. భవిష్యత్తులో అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆయనంటే నాకు చాలా ఇష్టం. నేను దర్శకుడి ప్రతిభ చూస్తాను. ఆయన హిట్ సినిమాలు తీస్తున్నారా, లేదా అని నేనెప్పుడూ ఆలోచించలేదు. బొమ్మరిల్లు భాస్కర్ తీసిన ప్రతి సినిమా కొత్తగానే ఉంటుంది. ఆ నమ్మకంతోనే ఈ సినిమా చేశానని అన్నారు.

# బాలీవుడ్‌కు ఫిక్స్ అయిన తాప్సీ

సొట్ట బుగ్గల సుందరి తాప్సీ పన్నుకు యాక్టింగ్ లైఫ్, కెరీర్ ఇచ్చిందే సౌత్ ఇండస్ట్రీ. ముఖ్యంగా టాలీవుడ్ ఆమెకు స్టార్డ్ డమ్ ఇచ్చింది. ఝుమ్మందినాదంతో ఎంట్రీ ఇచ్చిన ఈ ఢిల్లీ డాల్ ప్రభాస్, ధనుష్, వెంకటేశ్, గోపీచంద్, రవితేజ, మోహన్ లాల్, అజిత్ లాంటి సౌత్ స్టార్లతో జోడీ కట్టింది. అంతలో బాలీవుడ్ రమ్మంటే అక్కడకు వెళ్లిపోయింది. ఇక అప్పటి నుండి మేడమ్‌లో ఒరిజినాలిటీ- బయటకు వచ్చింది. నార్త్ బెల్ట్‌కు వెళ్లి టాలీవుడ్‌పై నోరు పారేసుకోవడంతో స్టార్స్‌తో నటించే ఛాన్స్ పోగొట్టు-కున్నట్లయ్యింది. బాలీవుడ్ వెళ్లాక లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో పాపులర్ అయ్యింది తాప్సీ. పింక్, నామ్ షబానా, తప్పడ్, హసీనా దిల్ రుబా, బద్లా లాంటి సినిమాలో ఆమె ఇమేజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ మధ్యలో తెలుగులో సినిమాలు చేసింది కానీ అవి పెద్దగా ఆడలేదు. ఆనందో బ్రహ్మ తర్వాత చేసిన ఏ తెలుగు సినిమా హిట్ కాలేదు. 2022 తర్వాత మిషన్ ఇంపాజిబుల్ చేశాక టాలీవుడ్ వైపు తొంగి చూడలేదు సొట్టబుగ్గలసుందరి. పూర్తి సేవలు బీటౌన్‌కే అందిస్తోంది. కెరీర్ స్టార్ట్ చేసిన దశాబ్దం దాటిన నార్త్ బెల్ట్‌లో త్రీ ఖాన్స్‌లో కేవలం షారూఖ్‌తో జోడీ కట్టింది తాప్సీ. సీనియర్ల కంటే జూనియర్లే బెటర్ అనుకుందేమో ఎక్కువగా యంగ్ హీరోలతో యాక్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు ప్రాజెక్టులున్నాయి. ప్రతీక్ గాంధీ సరసన హో లడకీ హై కహాన్. ఇస్వాక్ సింగ్‌తో గాంధారీ చేస్తోంది బ్యూటీ. రీసెంట్లీ- గాంధారీ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. త్వరలో నెట్ ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. మరీ బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న తాప్సీ.. ఇక టాలీవుడ్ కు టాటా చెప్పేసినట్లేనా..అన్న ప్రచారం సాగుతోంది.

# తమన్‌ను అన్ ఫాలో అవుతున్న చరణ్

## అదంతా ఉత్తిదే అని తేల్చిన రామ్‌చరణ్



స్టార్ హీరో రామ్ చరణ్ సంగీత దర్శకుడు తమన్‌ను సోషల్ మీడియాలో అన్‌ఫాలో అయ్యారనే వార్త రెండు రోజుల నుంచి వైరలవుతోన్న విషయం తెలిసిందే. తాజాగా దీనిపై చరణ్ టీమ్ ఓ ఆంగ్ల మీడియాకు క్లారిటీ ఇచ్చింది. ఆ వార్తల్లో నిజం లేదని వెల్లడించింది. రామ్‌చరణ్ మొదటినుంచి సోషల్ మీడియాలో తక్కువ మందిని మాత్రమే ఫాలో అవుతున్నారు. ఆయన కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే ఆయన ఫాలో అయ్యే వారిలో ఉంటారు. చరణ్ సంగీత దర్శకుడు తమన్‌ను అన్‌ఫాలో అయ్యారనే వార్తల్లో నిజం లేదని తెలిపింది. దీంతో ఈ రూమర్స్‌కు చెక్ పడింది. అసలేం జరిగిందంటే.. ఇటీవల తమన్ ఓ ఇంటర్వ్యూలో 'గేమ్ ఛేంజర్' పాటల వ్యూస్ గురించి మాట్లాడారు. యూట్యూబ్‌లో ఈ పాటలకు ఎక్కువ వ్యూస్ రాలేదన్నారు. 'గేమ్ ఛేంజర్' పాటలు అనుకున్న మేర అంచనాలను చేరుకోలేకపోయాయి. ఎందుకంటే అందులోని ఏ పాటలోనూ హుక్ స్టెప్ లేదు. దీంతో ఆడియన్స్‌కు రీచ్ కాలేదు. 'రా మచ్చా..', 'నానా హైరానా', 'జరగండి జరగండి..' ఈ పాటల్లో ఒక్క దాంట్లో కూడా హుక్ స్టెప్ లేదు. అందుకే వ్యూస్ రాలేదు. ఒక్క పాటలో మంచి స్టెప్ ఉంటే ప్రేక్షకులు దానికి కనెక్ట్

# రజనీ స్ఫూర్తితో లూసిఫర్‌లో సన్నివేశం




మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'లూసిఫర్2: ఎంపురాన్. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ముస్తాబవుతోంది. 2019లో విడుదలై బ్లాక్‌బస్టర్ సొంతం చేసుకున్న 'లూసిఫర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. తాజాగా 'లూసిఫర్'లోని ఓ సన్నివేశం గురించి పృథ్వీరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. లూసిఫర్' సినిమా మొత్తానికి మోహన్‌లాల్ ఎంట్రీ సన్నివేశం హైలైట్‌గా నిలిచింది. ఆ సన్నివేశానికి రజనీకాంత్ స్ఫూర్తి అని దర్శకుడు తెలిపారు. 'మోహన్‌లాల్ అంటే ఎవరో చెప్పడానికి లూసిఫర్‌లో ఒక్క సన్నివేశం సరిపోతుంది. ఆ ఎంట్రీ సీన్ మొత్తాన్ని రజనీకాంత్ గురించి విన్న కథను స్ఫూర్తిగా తీసుకొని తెరకెక్కించాను. రజనీ నివాసం ఉండే పోయెస్ గార్డెన్ వీధిలో ఎప్పుడూ ఎలా ఉంటుందో ఒక వార్తా కథనంలో చదివాను. ఆ కథనాన్ని చదివిన తర్వాత రజనీకాంత్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఒక సీన్ రాశాను. అదే మోహన్‌లాల్ ఎంట్రీ- సీన్. సినిమాలో దానికి మంచి ఆదరణ లభించిందని చెప్పారు.

రజనీకాంత్‌కు పృథ్వీరాజ్ వీరాభిమాని అని తెలిసిందే. గతంలోనూ ఎన్నో సందర్భాల్లో రజనీకాంత్‌పై తనకున్న అభిమానాన్ని వ్యక్తంచేశారు. 'లూసిఫర్ 2' -ట్రైలర్‌ను కూడా ఆయన మొదట రజనీకాంత్‌కు చూపించారు. రజనీ ఈ ట్రైలర్ చూసి తననెంతో ప్రశంసించారని ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తాను రజనీ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు- చెప్పారు. ఒకసారి ఆ అవకాశం వచ్చినా డేట్స్ సర్దుబాటు- చేయలేక డైరెక్ట్ చేయలేకపోయినట్లు- తెలిపారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685